STATE REGIONAL LIBRARY
30.2.18

I.S.I. మార్కుపొందినవి
లిలీ బిస్కట్లు మిఠాయిలు
ఆంధ్రలోని అన్ని ప్రాంతములలోను స్టాకిస్టులు కావలెను
లిలీ బిస్కట్ కం. ప్రై. లి॥ కలకత్తా-4
వివరములకు:
ది ట్రేడ్ ప్రొమోషంగ్ కార్పొరేషన్,
విజయవాడ-2.
పోస్ట్ నం. 958 టి.టి. నం. 350

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 154



శనివారం 5-9-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

పోలవరంవద్ద గోదావరిపై బరాజ్ నిర్మాణానికి అవకాశాల పరిశీలన

ప్రభుత్వ కార్యదర్శి, ఇంజనీర్ దర్యాప్తు చేస్తారని మంత్రి శ్రీ ఏ. సి. ప్రకటన

విశాఖ మంచినీటి సప్లయికి, పడవల కాలవ త్రవ్వకానికి వీలు ఏర్పడుతుందని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు, 4:

గోదావరి బరాజ్ పోలవరంవద్ద కట్టే విషయం దర్యాప్తులో ఉన్నదని, ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ జి. ఏ. నరసింహారావు, ప్రభుత్వ ఛీఫ్ ఇంజనీరు శ్రీ తంబు మల్లారెడ్డి కొద్దిరోజుల్లో వెళ్ళి బరాజ్ నిర్మాణస్థలం. కాల్వల గమనంగూర్చి పరిశీలన చేస్తారని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి చెప్పారు.

పోలవరందగ్గర బరాజ్ కడితే విశాఖపట్నంవరకు మంచినీరు సరఫరా చేయడమేగాక, పడవలు పోవడానికి వీలుగా కాల్వ తేవచ్చని, అదీగాక గోదావరిడెల్టాకు పంటకు నీరు హెచ్చుగా స్థిరంగా సరఫరా చేయవచ్చని ప్రభుత్వం అభిప్రాయమైనట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇప్పుడు గోదావరి ఆనకట్టకు ఎగువనే బరాజ్ కట్టవచ్చని శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ పూర్వం ఒక పథకం వేసి ఉన్నారు. ఇప్పుడు పరవలువస్తూ ఉంటే గోదావరినీళ్లు రక్షించ దము కష్టంగా ఉన్నదని, అందువల్ల బరాజ్ పోలవరందగ్గర కట్టి అటు విశాఖపరకు ఇటు తొర్లపాడు కంకి విజ్జేశ్వరములవరకు కాల్వలు తేవచ్చని కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, మరి కొందరు ఇంజనీర్లు ఆలోచిస్తున్నట్లు కనిపిస్తున్నది.

బరాజ్ కట్టవలసిన అవసరం ముఖ్యమైనది గనుక అందుకు రైతులు సహకరించడమే విషయం ముఖ్యమంత్రి 7 వ తేదీన రాజమహేంద్రవరంలో మాట్లాడగలరని బరాజ్ నిర్మాణం మువ్వగు వివరాలు నిర్మాణ స్థలాల నిర్ణయం ఇతర వివరాలు తేలాక ముఖ్యమంత్రి, తాము ఇరువురు వెళ్ళి రైతులకు మళ్ళీ ఒక ప్రకటన చెయ్యగలమని, ఎల్లండి తాము రాజమహేంద్రవరం వెళ్ళడంలేదని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

గోదావరి బరాజ్ నిర్మాణం విషయం త్వరలో ప్రభుత్వం చర్య తీసుకుంటుందని, బరాజ్ వస్తే విశాఖలో వెలకోల్పే ఉక్కు కర్మాగారమునకు మంచినీటి సరఫరగూడా అందుతుందనే అలోచనకూడా కొంత ఉన్నదని శ్రీ సుబ్బారెడ్డి తెల్పారు.

రైతులనుంచి మంచి సహకారం రాగలదని ఆశిస్తున్నామన్నారు. ఆరవ తేదీనే రాజమహేంద్రవరంలో పెద్ద రైతులు కొందరు సమావేశమై ముఖ్యమంత్రికి యివ్వాల్సిన హామీ, రైతుల సహకారమునుగురించి సమాలోచనలు జరుపగలరని, పాతరామాటాకీసులో 7 వ తేదీన సభ జరుగుతుందని తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు లభ్యతులు శ్రీ కృష్ణమ రాజబహదూర్ ఒక ప్రకటన చేస్తున్నారు.

బలిమెల జల విద్యుత్ ప్రాజెక్టు

రష్యా నిర్మాణపథకం తయారౌతున్న వైనం

కలకత్తా, సెప్టెంబరు 4: సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మాణం కావున్న బలిమెల జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణపథకాన్ని (బ్లూ ప్రింట్) లెనిన్‌గ్రాడ్‌లోని "గిద్రోపోయర్డ్ ప్రాజెక్ట్" సంస్థ తాలూకు నిపుణులు తయారు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టును పరిశీలనకై పైనిర్మిస్తారు.

ఇందుకు సంబంధించిన వివరాలను సోవియట్ సమాచారశాఖవారు విడుదల చేశారు. ఈ ప్రాజెక్టునిర్మాణం పూర్తి అయి, కాని ప్రారంభం అయితే అందులో 4 లక్షల 80 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అగలదని ఈ ప్రకటన తెల్పుతున్నది.

బలిమెలలో 8 టర్బయిన్లను, జనరేటర్లకు వేలకాల్పుతారు. ఇందుకుకావలసిన సామగ్రంపై లాలవరకు రష్యాలోనే నిర్మాణం అవుతాయి.

రష్యా నిపుణులు తయారుచేసిన నిర్మాణ పథకాన్ని అనుసరించి భారతదేశపు ఇంజనీర్లే బలిమెలలో హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్‌ను నిర్మిస్తారు.

విద్యార్థుల దాడిని గూర్చి విచారణ జరిపించాలి

ఒరిస్సా అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుల కోర్కె: సభను వాయిదా వేయడంపై విమర్శ

(స్వకీయ విశేష) భువనేశ్వర్, సెప్టెంబరు 4:

తమతో సంప్రతించకుండానే ఉపసభాపతి శ్రీ లోకనాథ మిశ్రా శాసనసభను యీ నెల 10వ తేదీవరకు వాయిదా వెయ్యటాన్ని ఒరిస్సాశాసన సభలోని ప్రతిపక్షాల నాయకులు నిన్న విమర్శించారు. అసెంబ్లీ భవనాలలోనే మొన్న విద్యార్థులు అల్లరి చేయడాన్ని గూర్చి విచారణ జరిపించాలని కోరారు.

మొన్న అసెంబ్లీలో జరిగిన సంఘటనలు శోచనీయమైనవంటూ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ యిలా అన్నారు: "దౌర్జన్యము, ఆస్తిపాస్తులను ధ్వంసం చేయడాలను ఎవరుచేసినా వారిని వివేకవంతులైన వారందరూ తప్పకుండా నిందిస్తారు. కాని, ప్రతిపక్షంవారితో సంప్రతించకుండా శాసనసభను హఠాత్తుగా వాయిదా వేయడము చాలా దురదృష్టకరము. ఇలాంటి ఆకస్మిక చర్యవల్ల మావల్ల కుట్రజరిగింది. మొన్నటి సంఘటనకు కారణాన్ని విచారించే వరకు, అభిప్రాయాన్ని వెల్లడించడం సాధ్యపడదు."

మొన్న జరిగిన సంఘటనలను తెలివైన వారెవరూ మెచ్చుకోరంటూ, వాటినిగూర్చి విచారణ జరిపించాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ప్రసన్నకుమార్ దాస్ కోరారు. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గంగాధర పాయికారే ఇలా అన్నారు: "మొన్న అసెంబ్లీలో జరిగిన సంఘటనలు చాలా శోచనీయమైనవి. దురదృష్టకరమైనవి. అనిదంపూర్వమైనట్టివి. ముఖ్యమంత్రి చాలా యుక్తి యుక్తంగా పరిస్థితి ఎదుర్కొని, మనసుకు కష్టం కల్గించే పరిస్థితి ఏర్పడకుండా చూచారు. ఒరిస్సా విద్యార్థులు యిది వరకెన్నడూ యిలాంటి చర్యలకు పూనుకొనలేదు. గనుక మొన్నటి వారి చర్యలో ఎవరో కొందరి వికృతకార్యక్రమం యిమిడి వున్నట్లు అనుమానం అలుకరుంది. గనుక మొన్నటి విద్యార్థుల చర్యలనుగూర్చి విచారణ జరిపించడం అవసరము."

నిన్న ఉదయం ఉప సభాపతి శ్రీ లోకనాథ మిశ్రా శాసనసభ వాయిదాను ప్రకటించినప్పుడు సభాపతి కుర్చీలో ఆయన కూర్చొనలేదు. మొన్నరాత్రి విద్యార్థులు ఆ కుర్చీని పాడుచేశారు.

పట్నాయక్ వ్యాఖ్య

మొన్న విద్యార్థులు అసెంబ్లీపై దాడి చేసిన సంఘటనలపై వ్యాఖ్యానిస్తూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ యిలా అన్నారు: "ప్రజాస్వామ్య పరిరక్షణకు విలయమైన అసెంబ్లీపై దాడిజరుపబడినది. అసెంబ్లీ పవిత్రత మట్టిపాలైంది. ఇది ఒరిస్సాకు దుర్దినము. ఇందువల్ల పోయిన ప్రతిష్ఠను పునరుద్ధరించుకునేందుకు ఒక తరం కాలం పడుతుంది."

తొమ్మిదికోట్లుఖర్చుతో వరదనిరోధకపథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 4:

నాలుగవపంచవర్ష ప్రణాళికలో వరద నిరోధక పథకాలక్రింద దాదాపు తొమ్మిదికోట్ల రూపాయిల వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పథకాలు సిద్ధం చేస్తున్నదని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి చెప్పారు. శ్రీ సుబ్బారెడ్డి వరద నిరోధకమండలి సమావేశమునకు ఢిల్లీ వెళ్ళి మొన్ననే రాజధానికి తిరిగి వచ్చారు.

నాలుగో ప్రణాళికలో అన్నిరాష్ట్రాలు మూడువేల కోట్ల రూపాయలవరకు పథకాలు యిచ్చినవి, ఒక్క పంజాబురాష్ట్రమే ఎనభై కోట్ల రూపాయలవరకు వరదనిరోధక పథకాలు కావాలని కోరింది, వాస్తవిక దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ తొమ్మిదికోట్ల రూపాయిలవరకే పథకాలు సిద్ధం చేసినదని, ద్రవ్యం ఎంతవరకు సాధ్యమో చివరకు దేశం మొత్తంమీద అంతవరకే పథకాలు తీసుకోవడం అవుతుందని మంత్రి చెప్పారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో ప్రణాళిక క్రింద విద్యుచ్ఛక్తి పథకాలకు రెండు వందల కోట్ల రూపాయిలు, నీటిపారుదల పథకాలకు నూటయాభై కోట్ల రూపాయిలు కావలసి ఉంటుందని తొలి అంచనా వేయబడింది, ఉద్యోగులు సమాలోచనలు చేసి నీటిపారుదల పథకాలు వందకోట్లకు, విద్యుచ్ఛక్తి పథకాలను 160 కోట్లకుకు దించాలని అభిప్రాయపడ్డారని తెలుస్తోంది.

శ్రీ డి. సంజీవయ్య మద్రాస్ ప్రయాణం రద్దు

మద్రాస్, సెప్టెంబర్ 4: కేంద్రకార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య విమానసర్వీసు రద్దు అయినందున మద్రాస్ రావడం విరమించుకున్నారు. శ్రీ సంజీవయ్య ఇవాళ ఉదయం హైదరాబాద్ చేరారుగాని ఢిల్లీ—మద్రాస్ సర్వీసు రద్దు అయినందున వారు మరల రాత్రి బయలుదేరి హైదరాబాద్‌నుంచి ఢిల్లీకి తిరిగివెళుతున్నారు.



సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఇటీవల కజకస్తాన్‌లో కొత్తగా సాగులోకి తెబడిన పంటపొలాలను శ్రీ క్రుశ్చేవ్ గోధుమపైరు పనస[illegible] పరిశీలించినప్పుడు, అక్కడ రైతులనుంచి తిరిగివస్తూ [illegible] తెస్తున్న దృశ్యం. (ఫొటో: యు. పి. ఐ.)

కరువుభత్యం హెచ్చింపు; ఆర్.టి.సి. వారిఅసంతృప్తి

సెప్టెంబరు 15 నుండి కార్మికులు సమ్మె చేస్తారని అంజయ్య ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 4:

కరువుభత్యం హెచ్చింపు విషయమై నిన్న ప్రభుత్వం చేసిన ప్రకటన రోడ్డురవాణా సంస్థ కార్మికులకు సంతృప్తి కల్గించలేదని, ఇదివరలో నిర్ణయించుకున్న ప్రకారం కార్మికులు సెప్టెంబరు 15 వ తేదీ నుండి సమ్మెచేస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ కార్మికుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. అంజయ్య నేడిక్కడ విలేకరిగోష్ఠిలో వెల్లడి చేశారు.

కార్మికులు జీవనవ్యయానికి పూర్తి పరిహారాన్ని కోరుతున్నారని, ప్రభుత్వం కరువుభత్యాన్ని వెలకు రు 16.50 లకు పెంచాలని కోరుతున్నారని అయన చెప్పారు. వెలకు రు 150, అంతకన్నా తక్కువ సంపాదిస్తున్నవారి కరువుభత్యాన్ని రు 5 లు పెంచటానికి, రు 150 నుండి రు 300 వరకు గడిస్తున్నవారికి రు 6 లు పెంచటానికి ప్రభుత్వం ప్రకటించింది.

కార్మికులు మరికొన్ని కోర్కెలనుకూడా కోరియున్నారని. వీటిని చెల్లించటానికి రోడ్డురవాణా సంస్థకు మరో రు 24 లక్షలు మాత్రమే ఖర్చు అవుతాయని శ్రీఅంజయ్య తెలియచేశారు. సంస్థ 'కార్మికులకు కన్నీరు తెప్పించకుండా క్రమబద్ధం చేసే పథకాన్ని ఆలోచిస్తున్నదని, ఈ పథకంద్వారా సంస్థకు నిటారు రు 36 లక్షలు మిగులుతాయని అయన తెల్పారు. ఈ విషయంలో సమాఖ్య సహకారం ఉంటుందని ఆయన హామీయిచ్చారు.

సమ్మె నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను అయన వివరించారు. సమ్మెచేయాలని 1964 జులై మధ్యప్రాంతంలోనే నిర్ణయించు కున్నప్పటికీ నిన్ననే నోటీసు యిచ్చామని, అయితే గౌరవప్రదమైన, సామరస్య పూర్వకమైన ఒప్పందం చేసుకోవటానికి సదా సిద్ధంగానే ఉంటామని ఆయన తెలియచేశారు.

ట్రిబ్యునల్ వ్యాఖ్యలపై హైకోర్టులో దరఖాస్తు

యు. పి. ప్రభుత్వ నిర్ణయం

లక్నో, సెప్టెంబర్ 3: గోండాసియోలాకు పర్గంనుంచి లోకసభకు జరిగిన ఎన్నిక రద్దు పరుచూస్తూ తీర్పునిచ్చిన సందర్భంలో ట్రిబ్యునల్ ప్రభుత్వంపైచేసిన విమర్శలు సహేతుకమైనవికావని తేలినందున, వాటిని ఉపసంహరింపజేయడానికై హైకోర్టులో త్వరలోనే ఒక దరఖాస్తు దాఖలుచేయగలమని ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలాని నేడు విధాన సభలో ప్రకటించారు.

శ్రీ రాంరతన్‌గుప్తా ఎన్నికకు రిటర్నింగు ఉద్యోగి శ్రీ సి.ఎం. నిగం ప్రధాన సాధనంగా వినియోగించుకోబడ్డారని, అనితిపద్ధతులు అనుసరించబడినవని, ఇందుకు ప్రతిఫలంగా ఆయనను ఫైజాబాద్ డివిజన్ కమీషనరుగా ప్రమోట్‌చేయడం జరిగిందని ఎన్నికల ట్రిబ్యునల్ వ్యాఖ్యానించివున్నది.

సభలో శ్రీమతి కృపలాని ఐదువుటల ప్రకటనను చదివారు. అందులో ఇంకా ఇలా వున్నది.

"ఈ తగాదాలో ప్రభుత్వంగాని శ్రీ నిగంగాని ఒక పార్టీకారు. ఇద్దరిలో ఎవరూ సత్యం ఇవ్వనూలేదు, ట్రిబ్యునల్ ఎదుట హాజరుకానూలేదు. అయినా కొన్ని విషయాలు మీకు చెప్పదలచాను. ఎన్నికలయాక ప్రభుత్వము ఎవరినీ సత్కరించ పోదా పెంచలేదు. పైపెచ్చు శ్రీ నిగంకు తీవ్రశిక్ష విధించింది. అది పూర్తయాకనే ఆయనకు ప్రమోషన్ వచ్చింది. అయినా ఆయన ఆపదనికి సమర్థుడని భావించినందుకే జరిగింది. ఏమయినా ట్రిబ్యునల్ ప్రభుత్వాన్ని పార్టీగా చేయకుండా అది చెప్పేది వినకుండా దానిని ఖండించడం నిన్న సంభవించిన విషయం. ఇది చాలా తీవ్రమయిన ఆలోచన చేయడమే."

ఇండొనీసియా దురాక్రమణపై మండలికి మలేసియా ఫిర్యాదు

దేశంలో అవాంతరస్థితి ఏర్పడినటు ప్రకటన: అనేకచోట్ల భీషణసమరం సాగుతున్నదట

ఐక్యరాజ్య సమితి (న్యూయార్క్) సెప్టెంబరు 4:

ఇండొనీసియా తన పొరుగుశాంతి ప్రియ రాజ్యమైన మలేసియాపై క్రమార్హంకాని ఘోరమైన దురాక్రమణ జరిపిందంటూ ఈ విషయమై దర్శించేందుకు భద్రతామండలి అత్యవసరంగా సమావేశం కావాలని మలేసియా గతరాత్రి అభ్యర్థించింది. మలేసియా అంతటా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు గతరాత్రి కొలాలంపూర్‌లో ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితిలో మలేసియా ముఖ్య ప్రతినిధి శ్రీ డాటోఓంగ్‌యోక్‌కిన్ నిన్న రాయిటర్ విలేకరితో ముచ్చటిస్తూ తమ ఫిర్యాదు విడదానికి మండలి సమావేశం వచ్చే మంగళవారం జరుగుతుందనుకొంటానన్నారు.

మలేసియాలో అత్యవసర పరిస్థితి

కొలాలంపూర్, సెప్టెంబర్ 3: మలేసియా అంతటా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు నేటి రాత్రి మంత్రివర్గ సమావేశానంతరం ప్రకటించారు.

ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్ మంత్రివర్గ నిర్ణయాన్ని విలేకరులకు వెల్లడి చేస్తూ ఇండొనీసియా దళాలు పెద్ద యుద్ధం బయలుదేరే ప్రమాదం కలదని దేశం [illegible] దక్షిణ మలయా మధ్యప్రాంతంలో [illegible] సియా విమానాలు 30 మంది పారాట్రూపర్‌లను దించినట్లు తెలుస్తున్నది,

భద్రతామండలి సమావేశాలను ఈ నెల సోవియెట్ ప్రతినిధి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఒకవేళ మండలి కనుక మలేసియా ఫిర్యాదును "వీటో" చేసినట్లయితే ఇండొనీసియనుల దురాక్రమణలను అరికట్టే హక్కు మలేసియాకు వుండగలదని శ్రీ తుంకూ అబ్దుల్‌రహ్మాన్ అన్నారు.

దేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ డటో ఇస్మాయిల్ నాయకత్వాన సమితికి మలేసియా ప్రతినిధివర్గం ఒకటి రెండు రోజులలో వెడుతున్నట్లు అయన వెల్లడించారు కూడ.

రక్షణ ఒడంబడిక ప్రకారం బ్రిటన్ మలేసియాను రక్షించే బాధ్యత వహించాలని అన్నారు.

సింగపూర్—కౌలాలంపూర్ ట్రంక్ రోడ్డు వద్ద కలలబప్ ప్రాంతంలో మలేసియా సెక్యూరిటీ దళాలకు, ఇండొనీసియా పారాట్రూపర్‌లకు భీషణ సమరం సాగుతున్నట్లు రక్షణశాఖ ప్రకటించిన కొద్దిసేపటికి అత్యవసర పరిస్థితి ప్రకటన వెలువడింది.

నేటి సాయంకాలంవరకు జరిగినపోరాటంలో నలుగురు ఇండొనీషియన్ సైనికులు మృతి చెందారు. చాలమంది గాయపడ్డారు.

అత్యవసర నియమాలభేదాల్ని, ఇండొనీషియనుల "అస్త్రమిత్రులను" శీఘ్రంగా దండించనీలవుతుంది.

తీరప్రాంతంలో ఇండొనీసియన్ గెరిల్లాలకు, మలేసియం నౌకాదళాలకు పోరాటం సాగుతున్నది.

ఉత్తర సరిహద్దుకుఉపద్రవం

థాయ్‌లెండ్‌కు అనుకొనివున్న ఉత్తరసరిహద్దుకూడా ఉపద్రవం ఏర్పడివున్నది. పదోన్నతి అమలలో దాదాపు కమ్యూనిస్టులలో మిగిలినవారు అచ్చట కాలంగడుపుతున్నారు. ఆ కమ్యూనిస్టు గెరిల్లాలతో సంబంధాలు పెట్టుకోడానికి ఇండొనీసియా ఏజెంట్లు యత్నిస్తున్నారు.

మలేసియా అర్థికమంత్రిని బ్రిటిష్ అర్థికశాఖామంత్రి, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ అర్థికశాఖమంత్రులు కలుసుకొని మలేసియాకు తమప్రభుత్వాలు అదనపు సైన్యాన్ని సహాయం నమకూర్చగలవని అభయమిచ్చారు,

మలేసియా రక్షణదళ సభ్యులలో ఒకరు మరణించారు; ఇంకొకరు గాయపడ్డారు.

జకార్తా నిరాకృతి

జకార్తా, సెప్టెంబర్ 3: దక్షిణమలయాలోని జొహోర్‌లో 30 మంది పారాట్రూపర్‌లను ఇండొనీసియా దించినట్లు మలేసియా చేసిన ఆరోపణ అవాస్తవమని ఇండొనీసియా విదేశాంగశాఖ నేడు ఖండించింది.

ఇండొనీసియాకు వ్యతిరేకంగా బలం సంపాదించుకోడంకోసం కౌలాలంపూర్ అల్లికకట్టు కథ అది అని అన్నది.

ఎటువంటి అవకాశాలన్నైనా ఎదుర్కొనడానికి ఇండొనీసియా సిద్ధంగా ఉండవలె నన్నది.

ఇండొనీసియా తమ పారాట్రూపర్‌లను మలేసియాలో దించినందుకు ఆస్ట్రేలియా విరసన తెల్పదలచిందని కాన్‌బెర్రా వార్త.

జొహోర్‌లో ఇండొనీసియనులపై జరుగుతున్న పోరాటంలో బ్రిటిష్ సైనికులు లేరని సింగపూర్‌లో బ్రిటిష్ సైనికప్రతినిధి ఒకరన్నారు.

సింగపూర్‌లోని గేలాంగ్ ప్రాంతంలోమళ్ళీజాతి కలహాలు ప్రజ్వరిల్లగా ఒక మలయన్ టాక్సీ డ్రైవర్ మృతిచెందారు. ఒక చైనీయునికి కత్తిపోట్లు తగిలినవి.

భారత అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మ్యాడ్రిడ్‌కి బయలుదేరివెళ్ళేముందు కౌలాలంపూర్‌లో విలేకరులతో ముచ్చటిస్తూ ప్రస్తుత సంఘర్షణలు మలేసియా, ఇండొనీసియాలమధ్య పెద్దయుద్ధానికి దారితీయదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఏదేమయినా, అది ఎంతటి బలిష్ఠమైనదైనా పెద్దయుద్ధాన్ని వాంఛించజాలదని చెప్పారు.

దక్షిణ మలయా మధ్యప్రాంతంలో ఇండొనీసియా విమానాలు 30 మంది పారాట్రూపర్‌లను దించినట్లు తెలుస్తున్నది,

భద్రతామండలి సమావేశాలను ఈ నెల సోవియెట్ ప్రతినిధి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఒకవేళ మండలి కనుక మలేసియా ఫిర్యాదును "వీటో" చేసినట్లయితే ఇండొనీసియనుల దురాక్రమణలను అరికట్టే హక్కు మలేసియాకు వుండగలదని శ్రీ తుంకూ అబ్దుల్‌రహ్మాన్ అన్నారు.

మండలి సమావేశం

మంగళ, బుధవారాలలో

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 4: ఇండొనీసియా దురాక్రమణపై మలేసియా చేసిన ఫిర్యాదును పరిశీలించడానికి భద్రతామండలి మంగళ, బుధవారాలలో సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

ఈనెల మండలి అధ్యక్షుడైన సోవియట్ ప్రతినిధి శ్రీ మలిక్‌కు మలేసియా అభ్యర్థన నిన్న సాయంకాలం సమర్పించబడింది.

సైనిక శాసనంతో సమానమైనవి అమలు

కౌలాలంపూర్, సెప్టెంబర్ 4: సైనికశాసనంతో సమానమైన అత్యవసర పరిస్థితికి సంబంధించినినిబంధనలు నేడు మలేషియాలో అమలులోకి వచ్చాయి.

ఇండొనీషియా గడగుమ్మటం సైన్యాలు దిగిడంవల్ల ఏర్పడిన పరిస్థితిమూలంగా ఇవి అమలులోకి తీసుకురాబడినాయి. పూర్వం కమ్యూనిస్టు తిరుగుబాటు జరిగినసందర్భంలో కూడ దేశంలో సైనికశాసనంపేర అమలు జరిగిన నిబంధనలతో ఇవి సమస్థాయిలో వున్నాయి.

సాయుధులైన పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. యుద్ధ సన్నద్ధమైన సైనికబలాలు ప్రధానమైన కేంద్రాలలో కాపరి కాస్తున్నారు.

మధ్యమలయాలో బ్రిటిష్ ప్రాంతంలో గాలి సమ్మెటాలద్వారా దిగిన 30 మంది ఇండొనీషియన్‌లలో నల్గురిని మన సైన్యాలు అంతవరకు చంపివేసినట్టు, 5గురిని పట్టుకున్నట్టు మలేసియా అధికారులు చెబుతున్నారు.

సింగపూర్‌లో అల్లర్లు

నగరంలో కర్ఫ్యూ

సింగపూర్, సెప్టెంబరు 4: గెలాంగ్ ప్రాంతంలో తిరిగి అల్లర్లు ప్రారంభం కావడంతో సింగపూర్‌లో కర్ఫ్యూ విధించబడింది. సింగపూర్ ప్రాంతీయ సైన్యం పిలవబడింది. అల్లర్లు జరిగిన ప్రాంతానికి పోలీసులు వెళ్ళి మూకలను చెదరగొట్టారు. ఈ అల్లర్లలో ఒకవ్యక్తి మరణించినట్లు అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

పోలీసులు ఇప్పుడు ఆయుధాలుధరించి వీధులలో తిరుగుతున్నారు.

ఇప్పుడు విధించిన కర్ఫ్యూ రేపు ఉదయం దాకా అమలులో వుంటుందని ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

అల్లర్లు ప్రారంభమైనట్లు తెలియగానే వీధులన్నీ నిర్మానుష్యం అయిపోయినాయి. దుకాణాలు మూసివేయబడ్డాయి.

ఈ అల్లర్లు అంతరిగిపోవటమే, ఈ మలేషియా వ్యతిరేకులు ప్రారంభించినవో ఇంకా తెలియడంలేదు.

గెలాంగ్‌జిల్లాలో నిన్న ఒక టాక్సీడ్రైవరు చంపబడినాడు. జులై నెలలో మలేకు చైనీయులకు జరిగిన తగాదాలలో 23 మంది చనిపోయారు. 450 మందికి పైగా క్షతగాత్రులైనారు.

నిన్న ఈ గెలాంగ్, ప్రాంతంలో ప్రారంభమైన అల్లర్లకు కమ్యూనిస్టులో, లేక ఇండొనీషియన్ ఏజెంట్లో కారకులని భావించబడుతున్నది.

ఉపాధ్యాయుల సందేశం

శాస్త్రి, ఇతర మంత్రుల సందేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: 'అజ్ఞానం, నిరక్షరాస్యతలపై జరిపే పోరాటంలో ప్రముఖ పాత్రవహించే ఉపాధ్యాయులకు లభ్యప్రయోజనాలను సాధించిపెట్టాలని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ఇతర కేంద్రమంత్రులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబరు 5 వ తేదీన ఉపాధ్యాయుల దినోత్సవం జరుపబడుతున్న సందర్భంలో ప్రధాని, ఇతర మంత్రులు సందేశాలిచ్చారు, అందులో కేంద్రప్రభుత్వములు సమాజం ఉపాధ్యాయులను బాగా చూడాలని, వారికి ఉర్జితంగా ఎటువంటి బాధలు, ఎటువంటి కొరతలు లేని శాంతిని అందచేయాలని, సమాజంలో వారికి అర్హమైన స్థానాన్ని యివ్వాలని కోరారు.

విద్యామంత్రి శ్రీ చాగ్లా ఉపాధ్యాయులకు ఒక కనీస వేతనాన్ని నిర్ణయించాల్సి ఉన్నదని తమ సందేశంలోను, తర్వాత ఆకాశవాణిలోను పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీకూడా సందేశమిచ్చారు.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
11-9-'64
వినాయక చవితి ప్రత్యేక హాస్య సంచిక
వెలువడింది! వెల: 50 పైసలు
★ ఇంచుమించు పది కథలు: అన్నీ హాస్యకథలే!
★ ప్రత్యేక వ్యంగ్యచిత్రాలు, వ్యాసాలు!
★ ఒక వర్ధమానతార ఫోటో పరిచయం
మొదలైన వెన్నోగాక 'పేరులోనె కలదు పెన్నిధి' అనే సంఖ్యాశాస్త్రవ్యాసంకూడా!

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ, నెల్లూరు

పని పేరు: (1) నెల్లూరు జిల్లా, కనుపూరు కాలువ త్రవ్వుట – మైలు 1/0 నుండి 3/0 వరకు.
(2) నెల్లూరుజిల్లా, కనుపూరు కాలువ త్రవ్వుట–మైలు 3/0 నుండి 4/0 వరకు.
(3) నెల్లూరు జిల్లా, కనుపూరు కాలువ త్రవ్వుట–మైలు 4/0 నుండి 5/0 వరకు.
(4) నెల్లూరు జిల్లా, కనుపూరు కాలువ త్రవ్వుట–మైలు 5/0 నుండి 6/0 వరకు.

మూపరం టెండింగ్ యింజనీరువారి ఆఫీసులో 25-9-64 తేదిన పై పనులకు కెటు ఫారములలో సీల్డు టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు:
(1) రు. 10-20 (2) రు. 10-20
(3) రు. 10-20 (4) రు. 10-20

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది: 15-9-64.

టెండరు ధరావత్తు రుసుము :–
(1) రు. 2500 (2) రు. 3000
(3) రు. 4000 (4) రు. 5000

(సం) పి. హెచ్. జగన్మోహనరావు,
మూపరం టెండింగ్ యింజనీరు,
నెల్లూరు సర్కిల్– నెల్లూరు.

ఇంజనీరింగ్ హాస్టల్స్

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

టెండరు నోటీసు

తేది 15-9-64 నుండి 28-2-65 వరకు యీ క్రింది అయిటములను సరఫరా చేయుటకు సీలువేసిన టెండరులు వార్డను, ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ హాస్టలు, వాల్తేరువారిచే కోరబడుచున్నవి. టెండరు ఫారములు మరియు యితర వివరములుగల నిర్ణీత ఫారములు రూ. 1–50 చెల్లింపుమీద ఇంజనీరింగు హాస్టలు ఆఫీసునందు లభించగలవు. టెండరులు ఆ నిర్ణీత ఫారములోనే 10-9-64 తేది సాయి 4 గంటలలోగా దాఖలు చేయవలయును.

అయిటములు. (1) వంటచెఱకు (2) పాలు (3) నేయి (4) బియ్యము (5) విస్తరాకులు (6) పప్పులు మిరపకాయలు, చింతపండు వగైరా. (7) ఎముకులులేనిమాంసము, చికన్–కోయబడినది (8) చేపలు, గ్రుడ్లు వగైరా. (9) కాయగూరలు (10) ఇంగ్లీషు కాయకూరలు (11) కాఫీ మరియు టీ పాకెట్లు (12) లినెన్ బట్టలు వుతుకుట.

వార్డను.
ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగు హాస్టల్సు.

ఔషధములు

రిజిష్టరు ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీరపాయసంతో (ఖీర్) 21-9-64 పౌర్ణమి నాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూపిరాడక పోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot. U.P

యంత్రసామగ్రి అమ్మకం

యు.ఎస్.ఎస్.ఆర్. అత్యంత ఆధునికమైన పారిశ్రామిక కుట్టుమిషన్లు!

పాదరక్షల పరిశ్రమకు, టార్పాలిన్ మరియు టెంట్‌లను తయారుచేయుటకు మరియు కుట్టుట మొదలగు వానికి బటన్‌హోల్, బటన్ ఫాజెనింగ్, ఓవర్ లాక్, జిగ్‌జాగ్, మిషన్లు గలవు. సంప్రదించండి:

Bhanji, Nanji & Co.,
P.O. Box No. 1671, Bombay-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

నోటిఫికేషన్

1964–65 సంవత్సరమునకు

గవర్నమెంటు పాలిటెక్నిక్ ఫార్ గర్ల్స్, కాకినాడయందు ఫార్మసీ డిప్లొమా కోర్సు నందు ప్రవేశములు.

1. కాకినాడ, బాలికల పాలిటెక్నిక్‌నందు ఫార్మసీ డిప్లొమాకోర్సులో ప్రవేశమునకు అభ్యర్థినులనుండి దరఖాస్తులు 15-9-64 తేదీన గాని అంతకు ముందుగాగాని ప్రిన్సిపాల్ వారికి చేరునట్లు కోరబడుచున్నవి.

నిర్ణీతమైన దరఖాస్తు ఫారము, ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్ ఫార్ గర్ల్స్, కాకినాడ వారినుండి రు. 0–50 లు లాంఛనరూపమున చెల్లించిగాని లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించి, స్వంత చిరునామాగల 0–15 పైసల తపాల బిళ్ళలు అంటించబడిన కవరును పంపి పొందవచ్చును, రిజిస్ట్రేషను రుసుము వసూలుచేయబడదు.

2. ఫార్మసీ డిప్లొమాకోర్సు రెండు సంవత్సరముల కాలపరిమితి కలిగియుండును.

3. అభ్యర్థులు రాష్ట్రమునుండి ఆంధ్ర ప్రాంతములోనివారుగా మాత్రమే అయియుండి యీ క్రింది అర్హతలు కలిగియుండవలెను:

(i) ప్రవేశ సంవత్సరముయొక్క జూలై 1వ తేదీనాటికి అభ్యర్థిని 15 సంవత్సరములు పూర్తియై యుండి 25 సంవత్సరములకు లోపు వయసు కలిగియుండవలెను. గరిష్ఠ వయోపరిమితిలో 3 సంవత్సరములు షెడ్యూలుకులములు, షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులకు సడలింపుమంజూరుచేయబడును. ఎట్టి పరిస్థితులలోను, ఎవరినీ వయస్సుమీద కనిష్ఠ వయోపరిమితి సడలింపబడదు.

(ii) పై కోర్సులో ప్రవేశముకోరు అర్థినులు ఎస్.ఎస్.ఎల్.సి. లేక మెట్రిక్ లేషను లేక యితర సమానమైన అర్హత కలిగియుండవలెను. అర్హతకు తెలిసిన పరీక్షను గ్రూపులవారిగ వేర్వేరు సార్టు క్యతార్థులయినవారు ప్రవేశమునకు అర్హులు కారు.

4. ప్రతి దరఖాస్తుతోను అర్హతకై తెలిపిన పరీక్షలో వచ్చిన మార్కుల అటెస్టు చేయబడిన నకలును, పుట్టినతేదితెలుపు సర్టిఫికేటు నకలును, అభ్యర్థిని షెడ్యూల్డు కులము/తెగలకు చెందినట్లయితే ఆ విషయమై డివ్యూటి తహసీల్‌దారు హోదాకు తక్కువగాని రెవెన్యూ అధికారినుండి ఒక సర్టిఫికేటును జత చేయవలెను. డివ్యూటి తహసీల్‌దారునకు తక్కువ కాని హోదాగల రెవెన్యూ అధికారినుండి వేటి విటి సర్టిఫికేటును కూడ జత చేయవలెను.

5. రుసుములు: ట్యూషన్‌ఫీజు వసూలు చేయబడదు. కాని విద్యార్థినులు ప్రవేశ సమయమున క్రింది మొత్తమును చెల్లించవలెను.
గేమ్సు ఫీ ... సాలుకు రు. 15/–
స్కూల్ మేగజీను... సాలుకు రు. 2/–
అసోసియేషన్ ఫీ ... సాలుకు రు. 5/–
కాషన్‌డిపాజిటు (ప్రవేశసమయమున) 10/–

6. స్కాలర్‌షిప్పులు ప్రవేశము లభించిన విద్యార్థినులలో సుమారు 30% మందికి మెరిట్–కమ్–మీన్స్ బేసిస్ ప్రకారము ఒక అభ్యర్థినికి నెలకు రు. 40/– ప్రకారము సంవత్సరములో 10 నెలలు యివ్వబడును.

7. రిజర్వేషన్స్: (i) 17% సీట్లు షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల వారికి కేటాయింపబడును. ఇందులో 14% షెడ్యూల్డు కులములకు, 3% షెడ్యూల్డు తెగలకు కేటాయింపబడును. కేటాయింపులో ఒకదాని కొకటి మార్పు లుండును. అవగా ఒక కేటగిరీనుంచి కేటాయింపుకు వారి నన్ని దరఖాస్తులు రాని పక్షమున మరియొక కేటగిరీనుంచి యిందులోకి అభ్యర్థినులను తీసుకొనబడుదురు. షెడ్యూల్డు ప్రాంతములందు నివసించు కొండకాపులు మరియు కొండ రెడ్లు మాత్రమే షెడ్యూల్డు తెగలక్రింద కొండకాపులు, కొండ రెడ్లు అని నిర్ణయించి పరిగణింపబడుదురు.

(ii) అదేవిధముగా సీట్లలో 3% ను వృత్తి కోల్పోయిన స్వర్ణకారుల పిల్లలకు కేటాయింపబడును.

(iii) సాంఘికముగా, విద్యావిషయముగా వెనుకబడిన తరగతులవారికి ఎట్టి కేటాయింపులు వుండవు.

8. అర్హతలు అన్ని సమముగా వుండిన జవాబుల (రక్షణదళముల) పిల్లలకు ప్రాముఖ్యము యివ్వబడును.

9. ఇతర వివరములు ఏవైనను అవసరమైనచో ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్ ఫార్ గర్ల్స్, కాకినాడ వారినుండి పొందవచ్చును.

డైరెక్టర్ ఇన్-ఛార్జ్,
డిపార్టుమెంటు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్.
హైదరాగూడ, హైదరాబాద్, (ఆంధ్రప్రదేశ్)

సర్వే ఆఫ్ ఇండియా

ఒక హిందీ టైపిస్టు కావలయును. ప్రారంభమున ఉద్యోగము తాత్కాలికము. వయస్సు: 1-10-64 నాటికి 18-21 సంవత్సరముల మధ్యనుండకూడదు. షెడ్యూల్డు కులములు/షెడ్యూల్డు తెగలు/రిజర్వేషన్ కాబడిన కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వృత్తికోల్పోయిన స్వర్ణకారులకు మొదలగు వారికి నిబంధనల ననుసరించి వయోపరిమితి సడలింపులు గలవు. అర్హతలు: కనీసము మెట్రిక్యులేషనుగాని లేక సమానపరీక్షలాని పాసయియుండవలెను. ఐ. ఏ. లేక ఐ. ఎస్‌సి. లో పాసయినవారికి ప్రాధాన్యత యివ్వబడును. హిందీలో నిమిషమునకు 25 పదముల చొప్పున వేగముతో టైపు చేయగలిగిన మంచి ప్రావీణ్యత కలిగియుండవలయును. అదనముగా (i) ఇంగ్లీషు టైపింగునందు పరిజ్ఞానము (ii) హిందీలో హెచ్చు విద్యార్హతలు (iii) హిందీ టైపిస్టుగా అనుభవమున్న మంచిది. జీతము: రు. 110–3–131–4–155–ఇబి–4–175-5-180మరియు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము కరువు భత్యము, ఇతర అలవెన్సులు. బాధ్యత: భారత యూనియన్‌నందు ఎవ్వటైనను, ఎక్కిప్ మిలిటరీ సర్వీసులలో మెయిలైజ్‌డ్ సర్వే యూనిట్లలోనూ ఎక్కడైనా నవిచేయవలసియుండును.

దరఖాస్తులు (అభ్యర్థుల స్వదస్తూరిలో) ఆంధ్రప్రదేశ్ నివాసులనుండి మాత్రము డైరెక్టరు, స్కెచింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, సోర్టుబాక్సు నెం. 124, హైదరాబాదు–29 (ఎ. పి.) వారికి అవసరమైన డాక్యుమెంట్లతో 1–10–1964తేదిలోగా పంపవలయును. హైదరాబాదులో జరుపబడు వ్రాతపరీక్షకు, టైపుపరీక్షకు మరియు ఇంటర్వ్యూ తేదీలు డైరెక్టరు, స్కెచింగ్ డైరక్టరేటు, సర్వే ఆఫ్ ఇండియా వారిచే అభ్యర్థులకు తరువాత తెలుపబడును. షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులకు తాము సాధారణముగా నివసించు స్థలంనుండి దూరం 75 కి.మైకంటె ఎక్కువయున్న యెడల సింగిల్ III వ తరగతి రైలుచార్జి (పాసింజర్), బస్ చార్జి లేక రోడ్డు మైలేజికి నిబంధనల ప్రకారము చెల్లింపబడును. రైల్వే కాన్ రసీదులు/బస్‌టిక్కట్లు ఇంటర్వ్యూ/పరీక్షసమయంనందు దాఖలుచేయవలెను. DA–25(93)/64.

శ్రీకృష్ణా టాకీస్, మింట్, మద్రాస్–21
నేటినుండి (4-9-64)

పద్మశ్రీ వారి **మురళీ కృష్ణ** (తెలుగు)
ఎ. నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, శారద, విజయలక్ష్మి.
డైరెక్టర్: పి. పుల్లయ్య. బి.ఎ.
నిర్మాత: పి. వెంకటేశ్వర్లు

PLEASE DON'T LET THE ELEMENTS STEAL YOUR STEEL

You are asking for trouble when you expose unprotected steel to the elements.

Protect steel by galvanising it.

And, for galvanising, come to us. We galvanise anything from a pin to a girder.

Of course, when we do something, we do it well—very well indeed!

Got any galvanising problems? Stop worrying and send them on to us.

LINE EQUIPMENTS PRIVATE LIMITED
Mechanical And Structural Engineers And Hot Dip Galvanisers
Government Press Post, SHORANUR Kerala State

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు రిజిస్టరు కాబడిన కేంద్ర మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్లనుండి మాత్రం తేది 30–9–1964 మ॥ 3–00 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., అనంతపూరు సర్కిల్, అనంతపూరు వారిచే వారి కార్యాలయమువద్ద దాఖలుచేయ కోరబడుచున్నవి.

పని పేరు	డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు సేల్సుటాక్సు చేర్చక	సేల్సు టాక్సు
(1)	(2)	(3)	(4)
1. టి.బి.పి. ఆయకట్ ప్రాంతమందు 'కె' నాగలాపురము నుండి అనుగొండ గ్రామం వరకు వాటర్ బౌండ్ మెకాడం రోడ్లను ఏర్పరచుట.	రు. 4,100/– (నాలుగు వేల వంద రూపాయలుమాత్రం)	రు. 12/– (పన్నెండు రూపాయలు మాత్రం)	రు. 0–25 పై. (ఇరువది ఐదు పైసలు మాత్రం)
2. టి.బి.పి. ఆయకట్ ప్రాంతమందు కొతాలవ్ నుండి పిల్లి గ్రామము వరకు వాటర్ బౌండ్ మెకాడమ్ రోడ్లను ఏర్పరచుట.	4,500/– (నాలుగు వేల ఐదువందల రూపాయలుమాత్రం)	14/– (పదునాలుగు రూపాయలు మాత్రం)	రు. 0–30 పై. (ముప్పది పైసలు మాత్రం)

2. టెండరు వివరములు, నిర్ణీత ఫారములు, షెడ్యూళ్ళు వగైరాలు సేవేజరు, లఫీన్ ఆఫ్ ది సూపరింటెండింగు ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. అనంతపూరు సర్కిల్, అనంతపూరు వారిచే జారీ చేయబడును. దరఖాస్తుతోపాటు ఒక్కొక్క పనికి క్రింద వివరించినట్లు రెండు ఖజానా చలానులను జతచేసి మేనేజరుగారికి ఆఫీసు పనిరోజులలో 10–9–1964 నుండి 17–9–1964 తేది (రెండు రోజులు చేర్చి) లోగా దాఖలు చేయవలెను.

(i) టెండరు డాక్యుమెంట్ల ఖరీదును చెల్లించుటకు "P. W.–III Other remittances" పద్దులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టి. బి. పి. డివిజన్, అదోని వారి పేరుకు చెల్లించవలయును.

(ii) "సేల్సుటాక్సును "XII. A. General sales tax" పద్దునకు చలాను ద్వారా చెల్లించవలయును.

3. దరఖాస్తుదారులకు టెండరు డాకుమెంట్లను అన్ని పనిరోజులలోను 18–9–64 నుండి 28–9–64 వరకు (రెండురోజులు చేర్చి) మేనేజరుగారిచే ఆఫీసు పనివేళలలో జారీ చేయబడును.

4. ఎట్టిపరిస్థితులలోను టెండరు డాకుమెంట్ల ఖరీదును వాపసు యివ్వబడదు.

5. ధరావతు సొమ్మును రొక్కము రూపమున మాత్రమే ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక సబ్–ట్రెజరీలోగాని టెండరు డాకుమెంట్లతోపాటు యివ్వబడిన విలువైన టెండరు నోటీసులో సూచింపబడినట్లు చెల్లింపవలయును. బ్యాంకులనుండి కాల్ డిపాజిటు రసీదులు లేక సేవింగ్సు సర్టిఫికేట్లు ధరావతు సొమ్ముగ అంగీకరించబడవు.

6. ప్రతి టెండరుతోపాటు 29–9–63 తేదీకితర్వాత అర్హతగల ఇన్‌కమ్ టాక్సు అధికారిచే యివ్వబడిన ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటును దాఖలుచేయవలెను. లేనట్లు జతచేయని టెండరులు నిరాకరించబడును.

7. టెండరు విధము మరియు కంట్రాక్టు :–K–2 ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి యొక్క స్టాండర్డ్ ఫీస్ వర్క్.

అనంతపూరు సర్కిల్, అనంతపూరు.
(సం) టి. పి. కృష్ణారావు,
మూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.

ఫ్లెమింగ్ తెరాప్యుటిక్స్

పార్లమెంటుసభ్యుడు రామకృష్ణఅయ్యర్ చే ప్రారంభం

మదరాసు, సెప్టెంబరు 3: పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.రామకృష్ణయ్యర్ విన్న సాయంత్రం, పార్క్‌టౌన్‌లో నెం 3/5 అయ్యాపిల్లై వీధివద్ద "ఫ్లెమింగ్ తెరాప్యుటిక్స్" అనే మందుల శాలకు ప్రారంభోత్సవం జరుపుచూ, ఉద్యోగము, పర్తకము, వ్యవసాయము— మరే వ్యాపారమైనప్పటికీ విజయార్థుడై, నిర్వహించాలనీ, 'కుర్వన్నేవేహ కర్మాణి' అనే భగవద్గీతా శ్లోకం, తమ విషయానికే ఉద్బోధిస్తున్నదనీ తెలియజేశారు.

ఇతర రంగాల విషయం అట్లావుంచి, వైద్య వ్యాపారంలో ధనార్జనలోపాటు సామాజిక సేవకుకూడా అవకాశం ఉందన్నారు. అవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే మందులకోసం ఖాతాదారులు వచ్చినప్పుడు, దానిని అదనుగా తీసుకుని ఎక్కువ లాభం గుంజక న్యాయమైన ధరను తీసుకోవటం సమాజ సేవే అవుతుందని శ్రీ రామకృష్ణ అయ్యర్ సూచించారు.

ఫ్లెమింగ్ తెరాప్యుటిక్స్' భాగస్వాములలో ఒకరైన శ్రీ బి.ఎస్.ఆర్.స్వామి, ఆరంభంలో ముఖ్య అతిథికీ, తదితర అహూతులకు స్వాగతం చెపుతూ స్టెతస్కోపు, పెన్సిలిన్ లాంటి హఠాత్పరికరాల పద్ధతిలో సుప్రసిద్ధ 'యాంటిబయాటిక్స్' 'తెరాప్యుటిక్స్' వైద్య క్రియల పితగా పేర్కొనదగిన అలెగ్జాండరు ఫ్లెమింగ్ పేరిట ఈ మందుల షాపుకు నామకరణం చేయటం జరిగిందన్నారు.

మద్రాసు కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయరు శ్రీ భాస్యంచెట్టి మాట్లాడుతూ, ఫ్లెమింగ్ 'తెరాప్యుటిక్' ప్రధాన భాగస్వామి శ్రీ పి.రామానుజయ్యను తమ వైశ్య సంఘంలో ప్రథమ పట్టభద్రునిగా శ్లాఘించారు. భాగస్వాములు, ఈ వ్యాపారంలోని మెలకువలను గ్రహించి జయప్రదంగా నిర్వహించగలరనటంలో సందేహంలేదు.

"ఫ్లెమింగ్ తెరాప్యుటిక్స్" ప్రధాన భాగస్వామి శ్రీ పి.రామానుజయ్య వందన సమర్పణచేస్తూ, శ్రీ రామకృష్ణయ్యర్ ప్రభుతులవారిని సనుపరించి సామాజిక సేవా దృక్పథంతో తమ వ్యాపారాన్ని నిర్వహించగలనన్నారు.

మొదటో, శ్రీరామకృష్ణ అయ్యర్ ప్రసంగించిన అనంతరం, శ్రీకారంతో ఖాతా పుస్తకం ప్రారంభించబడ్డది.

డాక్టర్ రాము సత్యనారాయణ మృతి

అమెరికాలోని ఆంధ్ర శాస్త్రజ్ఞుడు

బ్రూక్లిన్(డి), సెప్టెంబరు 2 :–నల్గొండ జిల్లా మాధవరం వాస్తవ్యులు డాక్టర్ రాము సత్యనారాయణగారు (వయస్సు 37) ఆగస్టు 15 వ తేదీన అమెరికాలో ఫ్లారిడా నుంచి వాషింగ్టన్‌కు కారుమీద వెడుతూ నాక్స్‌విల్లీ వద్ద జరిగిన కారు ప్రమాదంలో పెద్దకుమారుడు కుమార్ (5 సంవత్సరాల వయస్సు) తో సహా మరణించారు. వెనక సీటులో వున్న సతీమణి శ్రీమతి కృష్ణవేణి, రెండవ కుమారుడు (2 సం.) సతీష్ సురక్షితంగా వున్నారు.

భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన శ్రీ సత్యనారాయణ తిరుపతి విశ్వవిద్యాలయంలో అధ్యాపకులుగా వుంటూ మూడేళ్లక్రిందట గ్రాంటుమీద టెక్సాస్ విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రాచార్యుడుగా చేరారు. సకుటుంబంగా అక్కడ వుంటున్నారు. ఏడువేల సంవత్సరాలకు తేదీలుచూపే క్యాలెండరును తయారుచేసి పేటెంటు చేశారు. అమెరికా శాస్త్రజ్ఞుల ప్రశంసలు పొందారు.

(స్వ. వి.)

ఖాన్‌చే ప్రధాని పదవి స్వీకారం

సైగాన్, సెప్టెంబరు 3: జనరల్ న్గూయెన్‌ఖాన్ నేటి ఉదయం దలత్‌నుంచి ఇచ్చటికి తిరిగివచ్చినట్లు, ప్రధానమంత్రి పదవిని స్వీకరించినట్లు సైగాన్ రేడియో ప్రకటించింది.

జనగానపల్లె డి॥ ము॥ కోర్టులో
E. P. 93/64 in O. S. 124/63
D. H.: చాటకొండ వెంకటసుబ్బయ్య.
Y. Ds.: దొనపాటి వెంకటరెడ్డి వగైరా.

నోటీసు

పై వెంబరు వ్యాజ్యములో క్రింది షెడ్యూలు దాఖలాభూములు 11–9–64తేదీన కోర్టులో వేలమువేయబడును. షెడ్యూలు

కర్నూలు డి॥ జనగానపల్లె సబ్॥ డి॥ లో చేరిన యర్రగుడి గ్రామం పొలంలోని ప్రతివాదుల స్వాధీనంలోవుండే D. బాలవెంగళరెడ్డి భూములకు వెంబరువారి వివరం:

	ఎస్. నెం.		విస్తీర్ణం
1.	165/2	...	3–88
2.	43	...	7–00
3.	59/1	...	4–22
4.	171/2	...	2–68
5.	74	...	5–24
6.	57/2	...	1–12
7.	57/3	...	1–01
8.	57/4	...	1–14
9.	109	...	3–80
10.	89	...	0–90
11.	42/2	...	2–79
12.	55/2	...	6–60
13.	114	...	4–82
14.	146	...	2–92
15.	55/1	...	2–70
16.	20/1	...	5–65
17.	39	...	7–26

ఎం. అహమదీ హుస్సేన్,
ఫీల్డర్ ఫార్ డి. హెచ్.

SAMS/LE/2

మదరాసు వార్తలు

పుదుచ్చేరి మంత్రివర్గ నిర్మాణం

మద్రాస్, సెప్టెంబర్ 3: పుదుచ్చేరి సూబాప శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ వెంకట సుబ్బారెడ్డియార్ ఇరాళ ఉదయం మరల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకుని మంత్రివర్గ నిర్మాణంగూర్చి చర్చించారు. శ్రీ రెడ్డియార్ మధ్యాహ్నం బయలుదేరి పుదుచ్చేరి వెళ్లారు. లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ ఎస్. యల్. శీలంతో కలసి ఢిల్లీవెళ్లి దేశీయ వ్యవహారాల మంత్రిని, రాష్ట్రపతిని కలుసుకుంటారు.

సాయం తరగతులు: మద్రాస్ విశ్వవిద్యాలయం ప్రతిపాదన

మద్రాస్, సెప్టెంబర్ 3: కొన్ని సంస్థలలో ప్రీ యూనివర్శిటీ డిగ్రీ తరగతులకు సాయంతరగతులను ప్రారంభించాలని మద్రాస్ విశ్వవిద్యాలయం సిండికేట్ నిశ్చయించారు. పరీక్షలు మామూలు విద్యార్థులకు వీరికి ఒకటే అయినా సాయం తరగతులలోని విద్యార్థులు మామూలువారికంటే ఒక సంవత్సరం అధికముగా చదువవలసి వుంటుంది. తరగతులు సాయంత్రం 5–30 నుంచి 8–30 వరకు వుంటాయి. స్త్రీలను స్త్రీల కళాశాలల్లోని సాయం తరగతులలోమాత్రం చేర్చుకుంటారు.

ఆలిండియా ముస్లిం లీగు

మద్రాస్, సెప్టెంబరు 3: లీగు సభ్యులకు కాంగ్రెసులో చేరుటకు అనుమతి ఇస్తూ ఆలిండియా ముస్లింలీగు తీర్మానించింది. ఆగస్టు 30 న జరిగిన సమావేశములో లీగు కౌన్సిల్ జాతీయ కాంగ్రెసును, ప్రజాస్వామ్య పాన్థువాద విధానమును బలపరిచి, ముస్లిముల రాజకీయ లక్ష్యాల సాధనకోసము ఇతర పార్టీలతో సహకరించే విధానమును ధృవపరచింది.

రు 3 లక్షల కరెన్సీ, రు 4లక్షల విలువగల నగలు స్వాధీనం

జెహరాబాద్, సెప్టెంబరు 3: ఇక్కడ ఒక వ్యాపారసంస్థ యజమాని ఇంట్లో రాబడిపన్ను అధికారులు దాడిచేసి రు 3 లక్షల కరెన్సీనోట్లు రు 4 లక్షల విలువగల నగలు స్వాధీన పరచుకొన్నారు. ఈ డబ్బు, నగలు వెలలో చూపని బాపతువని తెలుస్తోంది. మొత్తం 26 గంటలసేపు సోదా జరిగింది.

పన్నుల ఎగవేత కనిపెట్టే భాగానికి చెందిన ఒక ఆఫీసరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ వ్యాపారసంస్థ యజమాని పన్ను ఎగవేసినట్లు దాఖలామాపే కాగితాలు కొన్ని దొరికాయని చెప్పారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, సెప్టెంబరు 6

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)
ఉ. 6–30 సుప్రభాతం 6–45 (విజయవాడనుండి రిలే) 7–15 సంకీర్తనం 7–30 (విజయవాడనుండి రిలే) 7–45 ఎస్. ఎస్. బాలముకుంద్: ఖయాల్ 8–15 లలిత సంగీతం 8–30 మరాటీ శ్రోతలకు 9–00 బచ్చోంకేలియే 9–30 కన్నడ శ్రోతలకు 10–00 హిందీ కదంబ కార్యక్రమము.
మ. 12–30 చిత్రజగత్ 1–00 రంగల్లి 2–00 ప్రాదేశిక్ సుగమసంగీత్ 2–20 బాలవినోదం 3–00 (విజయవాడనుండి రిలే)
సా. 6–00 స్థానిక ప్రసారములు 6–20 బి పలె 7–15 బి పలె 7–30 నగరవాణి 8–15 చిత్రసీమ 8–45 ప్రసంగం (ఉర్దూ) 9–30 ఎస్. ఎస్. బాలముకుంద్ ఖయాల్ 9–45 నవరస 10–35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు)
ఉ. 6–30 ఎ పలె 7–45 ప్రసార సమాప్తి.
(49.02 మీటర్లు)
8–00 ఎ పలె 8–30 పి. హెచ్. దాస్కార్ 9–30 ప్రసార సమాప్తి.
(42.02 మీటర్లు)
మ. 12–30 ఎ పలె 2–10 డి. కె. పట్టమ్మాళ్ 2–20 ఎ పలె.
(60.12 మీటర్లు)
సా. 6–00 ఎ పలె 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–30 వాద్యగోష్ఠి 8–00 పలె 8–45 వేణువు, క్లారినెట్ 8–55 ఎ పలె 9–30 సంగీతాస్వాదం: 10–30 ఎ పలె 10–35 ప్రసార సమాప్తి.

కడప
(265.5 మీటర్లు)
విశాఖపట్నం
(322.6 మీటర్లు)
సా. 6–00 నుండి రా. 9–30 వరకు
(89.42 మీటర్లు)
ఉ. 6–30 ఎ పలె 7–45 ప్రసార సమాప్తి.
(49.02 మీటర్లు)
8–00 ఎ పలె 8–30 పి. హెచ్. దాస్కార్ 9–30 ప్రసార సమాప్తి.
(42.02 మీటర్లు)
మ. 12–30 ఎ పలె 2–10 డి. కె. పట్టమ్మాళ్ 2–20 ఎ పలె.
(60.12 మీటర్లు)
సా. 6–00 ఎ పలె 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–30 వాద్యగోష్ఠి 8–00 పలె 8–45 వేణువు, క్లారినెట్ 8–55 ఎ పలె 9–30 సంగీతాస్వాదం: 10–30 ఎ పలె 10–35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ. 6–30 శుభోదయం 6–45 భక్తి రంజని: 7–15 సంగీతశిక్షణ 7–30 అమరవాణి 7–45 సుబర్దసంగీత్ 8–15 పాల వెల్లి.
మ. 12–30 భ్వటూరి విజయేశ్వరరావు వయొలిన్ 1–00 (హైదరాబాద్‌నుండి రిలే) 3–00 త్యాగమూర్తి వాణిక.
సా. 6–00 స్థానిక ప్రసారములు 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–30 ఫిల్ సంగీతం 7–45 హిందూస్థానీ సంగీతం 8–00 శెమ్మంగుడి ఆర్. శ్రీనివాస అయ్యర్ 9–30 వాద్యపరిచయం 9–45 లలితసంగీతం: ఎం. చిత్తరంజన్, వి. సరళ 10–00 ఇవ్వటూరి విజయేశ్వరరావు వయొలిన్ 10–35 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)
ఉ. 6–45 మంగళగానం 7–00 తుది స్పాదల్‌గల్ 7–30 చిత్రగానం 8–00 మధురగీతం 8–15 శ్రీరంగం వి.ఎస్.కృష్ణమూర్తిరావు.
మ. 12–30 కీర్తనమాల 1–00 ఫయాజ్ ఖాన్ 1–30 గానమంజరి 1–50 గీతమంజరి 2–10 పెల్లిశై 2–25 విజయలక్ష్మి జ్ఞానస్కందన్, నాటిక (తమిళం).
సా. 5–30 విజయలక్ష్మి జ్ఞానస్కందన్ 6–20 (గ్రామస్థులకు (తమిళం) 7–30 కె. సుబ్రహ్మణ్యం: వీణ 8–00 టి. ఎస్. సరస్వతి నరసింహన్ 9–00 టి. ఎస్. నరసింహన్ 9–30 రామిళ రూపకం 9–45 తిరుచ్చి పలె 10–30 ప్రసారసమాప్తి.

మద్రాస్-బి
(211.3, 60.98 మీటర్లు)
ఉ. 6–45 ఎ పలె 7–15 సంగీత మంజరి 7–30 వేణువు 8–15 ఎ పలె.
(211.3, 41.90 మీటర్లు)
మ. 10–45 ఆటవిడుపు 11–30 మలయాళ కదంబ కార్యక్రమము 12–00 కన్నడ కదంబ కార్యక్రమము 12–30 సూర్యకాంతి 1–00 వాద్యగోష్ఠి 1–40 గీతమంజరి 2–00 వచనగీతం 2–10 పాపులర్ 3–00 వైదేహి.
(211.3, 60.98 మీటర్లు)
సా. 5–30 పాశ్చాత్య సంగీతం 6–05 ఎ పలె 6–35 పలె టి. వి. కృష్ణమూర్తి 7–15 క్వార్టెట్ 7–30(తిరుచ్చి నుండి రిలే) 7–45 ఎ పలె 8–30 కె. సుబ్రహ్మణ్యం: వీణ 9–30 పాశ్చాత్య సంగీతం 10–35 ప్రసార సమాప్తి.

క్రీడారంగం

వరంగల్లులో నెహ్రూ స్టేడియమ్ నిర్మాణ కృషి

వరంగల్లు, సెప్టెంబర్ 3: దేశంలో క్రీడా వ్యాప్తికి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నిర్వహించినకృషికి ప్రశంసా చిహ్నంగా వరంగల్లులో "నెహ్రూ మెమోరియల్ స్పోర్ట్స్ స్టేడియమ్

పాకిస్తాన్‌కు కాశ్మీరును వప్పగించే ప్రసక్తే లేదు

సాదిక్ స్పష్టీకరణ : కాంగ్రెసుతో మహాసభ విలీనానికిసమయంరావాలి: శ్రీనగరులో కొట్లాటలు

జమ్ము, సెప్టెంబరు 3:— కాశ్మీరును పాకిస్తాన్‌కు వప్పగించడమనే ప్రశ్నే లేదని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు స్పష్టం చేశారు. పాకిస్తాన్‌కు ఆహ్వానం ఇవ్వాలని తాము కేంద్రానికి సిఫార్సుచేసినట్లు వెలువడిన వత్రికా వార్తలను ఖండించారు.

జమ్ము-కాశ్మీరు శాసనసభ వర్షఋతు సమావేశం ఈ నెల 21 నుంచి అక్టోబరు 5 వరకు జరుగుతుంది. ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలకు మౌల్వీఫరూక్ అనువరులకు నేటి ఉదయం చెదురుగా ఘర్షణలు జరగడంతో ఉద్రిక్తత పెరిగింది. 6 గురు అరెస్టయారు.

ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ జమ్ము జాతీయ మహాసభ రెండురోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ యుద్ధవిరమణ రేఖమీదుగా రోజూ గుండ్లవర్షం కురిపిస్తున్న పాకిస్తాన్‌కు కాశ్మీరును వప్పగించి ప్రజలబాధలు ఎక్కువ చేయడం ప్రభుత్వ అభిమతం ఎన్నడూ కాదని వివరించారు. ఇంకా ఇలా అన్నారు.

"భారత జాతీయ కాంగ్రెసులో మహాసభ విలీనానికి ఒక పద్ధతి వున్నది. అది కాంగ్రెసు నిబంధనావళిలోనే పేర్కొనబడింది. కనుక ఇందుకు కొంతకాలం పట్టుతుంది."

"కాశ్మీరు విలీనాన్ని కొందరు సవాలు చేస్తున్నారు. కాని వారు ఈ విలీనం ఏనాడో నిర్ణయమైన యదార్థమని 1947 లోనే ఈ ప్రసక్తి ముగిసిందని గుర్తించాలి. పాకిస్తాన్‌తో స్నేహాన్ని ప్రతివారూ కోరుతున్నారు. కాని అందుకు ఏదయినా పద్ధతిపండాలి. మనకున్న దానిని వారికి వప్పగించడంద్వారా ఈ స్నేహాన్ని కొనాలేము."

నేడు నగరంలో జరిగిన కొట్లాటలలో 10 మంది ముగ్గురు పోలీసులు సహా గాయపడ్డారు. ఫ్రంట్ కార్యకర్తలు గుంపులు గుంపులుగా ఊరేగారు. నల్లజెండాలు పుచ్చుకు ఫరూక్ వ్యతిరేక నినాదాలిచ్చారు. కల్హోల్ప్రాంతాలలో 144 వ సెక్షన్ జారీ అయింది. ఫ్రంట్ కార్యకర్తలు ఆవామీ కార్యాచరణ పంచకార్యాలయాలపై దాడులు సాగించి మౌల్వీఫరూక్ పోటోలను అగులబెట్టారు.

నేడు మంగళవారం నాటి కొట్లాటలలో గాయపడిన ఒక ఫ్రంట్ కార్యకర్త నేడు మరణించాడు. అంత్యక్రియలలో పాల్గొనడానికి పార్థాళు జరపాలని ఫ్రంట్ ఆదేశించింది. శవాన్ని పూర్తిగింపుగా తీసుకువెళ్లి అమరజీవుల శ్మశానవాటికలో సమాధిచేశారు.

మాజీరక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు ఆలంబాదులో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ దురాక్రమణ తొలగిపోతే కాశ్మీరు సమస్య పరిష్కారం జరగదని సూచించారు. "అసలు కాశ్మీరు ఒక సమస్యేకాదు, మన సెక్యూరిటీకంటే అది ఒక పరీక్ష. దౌర్జన్యానికి లొంగిపోకుండా ఒక హెచ్చరిక" అని చెప్పారు. 300 ఏండ్లు మనలను పరిపాలించిన పెద్దలు ఈనాడు "నిజాయితీగల బ్రోకర్లు"గా తయారై కాశ్మీరును స్వతంత్రం చేయమని సలహా ఇస్తున్నారని, విభజించమని కోరుతున్నారని, అన్నారు. ఒకసారి దేశవిభజన చవిచూచిన దేశప్రజలు తిరిగి మరో విభజనను జరుగనివ్వరని హెచ్చరించారు. సమష్టిరక్షణ సూచన వస్తావిస్తూ అదే సాధ్యమయితే అసలు విడిపోవడమే జరిగేది కాదన్నారు. అయినా పాకిస్తాన్ చైనానుంచి మనలను రక్షించగలడనేమిటని ప్రశ్నించారు. భారత్ పాకిస్తాన్‌ల రక్షణ అంటే మన సార్వభౌమాధికారాన్ని త్యజించడమేనని వివరించారు. కాశ్మీరును వదలుకోవడానికి భారత ప్రజలు ఎన్నడూ అంగీకరించబోరని గుర్తించవలసిందిగా బ్రిటన్, అమెరికా ఆఫ్రికా ప్రజలను కోరారు.

బాన్ యాత్రకు కృశ్చేవ్ సమ్మతి

బాన్, సెప్టెంబరు 3: రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ బాన్‌కు రావడానికి అంగీకరించినట్లు పశ్చిమజర్మనీ వార్తాసంస్థ నేడు తెలియజేసింది. ఇప్పుడు యాత్రయొక్క ప్రయోజనాన్ని, ఉద్దేశాన్నిరష్యాప్రభుత్వం అంగీకరించగానే పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డా. ఎర్హార్డ్ ఆయనకు ఆహ్వానాన్ని పంపిస్తారు.

తూర్పు జర్మన్—ఆగ్నేయ ఆసియా మిత్రమండలి వారి ఆహ్వానమీద, బెల్గారు భారత—జర్మన్ మిత్రమండలి స్థాపక కార్యదర్శి శ్రీ కెంచం పురుషోత్తమరావు ఉభయ జర్మన్‌దేశము పర్యటించుటకు సెప్టెంబరు మొదటివారంలో వెడలుచున్నారు.

దక్షిణాది నిషేధిత వడ్లధరలు

ఈ నెలాఖరులోగా ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబరు 2: దక్షిణ మండలంలో వడ్ల ధరల నిర్ణయానికి ఒకసూత్రము ఆంధ్ర, మైసూరు, కేరళ, మద్రాసు ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో అంగీకరించబడినది:

ఈ సూత్రం ప్రతిపదికపై వివిధ రకాల వడ్లకు ధరలను ఈ నాలుగురాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాయి. ఆ తరువాత, బహుశః ఈ నెలాఖరులోగా కేంద్ర ప్రభుత్వము వడ్ల ధరలను ప్రకటించవచ్చని తెలుస్తున్నది.

వచ్చే జనవరినుండి మర పట్టడానికి లభ్యమయ్యే కొత్త వంటకు ధరలు నిర్ణయించేందుకు భారత ప్రభుత్వము ప్రత్యేకంగా ఆలోచిస్తున్నదనీ, ఇప్పుడు నిర్ణయించదలచిన ధరలు ఈ వరకే పూడ్చు జరిగిన వంట తాలూకు వడ్లకు మాత్రమేనని స్పష్టం చేయబడినది.

టోకు వ్యాపారులకు మిల్లులవద్ద అనువదించే లాభము, వడ్లు—బియ్యం నిష్పత్తి విషయాలపై అంగీకారము కుదిరినట్లు సమావేశానంతరం వెల్లడించబడినది.

బియ్యానికి నిర్ణయించిన ధరల దృష్ట్యా, వడ్లకు ధరలు నిర్ణయించబడుతవి.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తరపున సివిల్ సప్లయిలశాఖ డైరెక్టరు శ్రీ గోపాలకృష్ణ పాల్గొన్నారు. ప్రొక్యూర్‌మెంటు డైరెక్టరు శ్రీ పి. కె. ముఖర్జీ భారత ప్రభుత్వం ప్రతినిధిగా పాల్గొన్నారు.

శ్రీనాథ హత్య

పరీక్షకోసం భర్త నిర్బంధం

బొంబాయి, సెప్టెంబరు 3: కంపాలా అనే ఓడ మొంబాసా నుంచి బొంబాయికి వస్తూవున్న సందర్భంలో అందులో ప్రయాణముచేస్తున్న ఒక స్త్రీని ఆగస్టు 29 రాత్రి దారిలో ఎవరో కత్తితో పొడిచారు. ఆమె ఆ కత్తిపోట్లతో మరణించింది. అప్పుడు ఆ నౌక ఆ శవంతో బొంబాయి రేవుకు చేరింది. పోలీసులు ఆ శవాన్ని పశపరచుకొని శవపరీక్షకుగాను పంపించారు.

ఈ హత్యకాబడిన స్త్రీ పేరు కమలా చుదానమ. వయస్సు 32 సంవత్సరాలు. ఆమె భర్త, 5 గురు పిల్లలుగూడా అదే ఓడలో ప్రయాణంచేశారు. ఇప్పుడు పోలీసులు ఆమె భర్త కర్పోన్‌దాస్ చుదానమను, నైరోబీ వ్యాపారసంస్థ గుమాస్తాను ఇంకొకణ్ణి పరీక్ష కోసం నిర్బంధంలోకి తీసుకున్నారు. ఆ గుమాస్తా సెలవుమీద దేశం వస్తున్నాడు.

చుదానమ బంధువులకు పిల్లలను అప్పగించారు.

పోలీసులు చెబుతున్నదాన్నిబట్టి కమలను పొడిచిన ఉదంతం తెలిసిన అనంతరం చుదానమను ఓడ కెప్టెన్ బొంబాయిచేరేదాకా "లాక్"లో పెట్టివుంచారు. ఒక ప్రయాణీకుడు ఈ కత్తిపోటు ఉదంతాన్ని కళ్ళతో చూచినట్లూ చెప్పగంపల్ల ఓడ కెప్టెన్ అట్లా చేయడం జరిగిందని పోలీసులు అంటున్నారు.

టోకియో, సెప్టెంబరు 3: భారత్‌కు సుమారు రు. 30 కోట్లు అప్పు ఇవ్వడానికి జపాన్ ఎగుమతి-దిగుమతిబ్యాంకు, ప్రయివేటుబ్యాంకులు తగు ఏర్పాట్లు చేసేవిధంగా భారత్—జపాన్‌ల మధ్య నేడు వప్పందం కుదిరింది. ఈ విషయం జపాన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.



పుదుచ్చేరి శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఎన్నికఅయిన శ్రీ వెంకట సుబ్బారెడ్డియార్ గారు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను మొన్న మద్రాసులో కలుసుకున్నారు.

కరువు భత్యంలో 80 శాతం 'కరువు వేతనంగా' ఏర్పాటు

సెప్టెంబరు 1 నుండి అమలు; కొత్తస్కేళ్ళు 1965 నుండి అమలుకానున్నట్టు ఏ. సి.

దినసరి కార్మికులను భాయంచేయడానికి నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 3: 1964 సెప్టెంబరు 1 వ తేదీ నుండి కరువుభత్యంలో 80 శాతం 'కరువు వేతనం'గా పరిగణింపబడుతుందని, మిగతా 20 శాతం కరువుభత్యంగా యివ్వబడుతుందని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

80 శాతం కరువుభత్యాన్ని ప్రతిపదిక వేతనంలో విలీనం చేసి కొత్త వేతన స్కేళ్ళను తయారుచేయటం జరుగుతుందని, కొత్త స్కేళ్ళు 1965 జనవరి 1 వ తేదీ నుండి అమలు చేయబడతాయని మంత్రి తెల్పారు.

ప్రభుత్వ శాఖలన్నింటిలోని వర్కు ఛార్జి సంస్థ, అప్రెంటిస్ సబార్డినేటు సర్వీసు, కన్‌స్ట్రక్షన్ సబార్డినేటు సర్వీసులకు చెందిన కార్మికులకు సెప్టెంబరు 1 వ తేదీ నుండి మరో రు 5 ల కరువుభత్యం యివ్వబడుతుంది.

అన్ని శాఖలలో రోజు కూలిపై పనిచేసే కార్మికులకు—వారిని నామినల్ మస్టర్ రోల్ (ఎన్. ఎం. ఆర్.) అని పిలుస్తారు—సెప్టెంబరు నుండి నెలకు రు 5 లు ఎక్కువ వస్తాయి. ఈ ఏర్పాటువల్ల ప్రభుత్వం సి. డబ్ల్యు. డి. శాఖకు మరో రు 50 లక్షలను, ఇతర శాఖలకు ఇంకో 50 లక్షలను భర్తుపెట్టాల్సి ఉంటుంది.

అయిదు సంవత్సరాల సర్వీసు ఉన్న ఎన్. ఎం. ఆర్. కార్మికులను భాయం చేసే నమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెల్పారు. ఈ కార్మికులను భాయం చేయవచ్చునని అయిన తెలియజేశారు.

పి. టి. ఐ. వార్తాసంస్థ ప్రభుత్వం పరుసగా అయిదేళ్ళు సర్వీసుఉన్న కార్మికులను భాయం చేయటానికి నిశ్చయించుకున్నట్టు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలియచేశారని ప్రకటించింది. ఈ నిర్ణయం మూలాన వేలాదిమంది కార్మికులకు ప్రయోజనం కల్గుతుంది. వివిధ శాఖలలో పదేళ్ళకు పైగా సర్వీసుఉన్న కార్మికులు వేలాదిమంది ఉన్నారు. అయిదేళ్ళకన్నా ఎక్కువకాలం నుండి పని చేస్తున్న కార్మికుల సంఖ్య ఎంతో లెక్కవేస్తున్నారు. ఈ కార్మికులను భాయం చేసే విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని శ్రీ సుబ్బారెడ్డి రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు నామక్షత్ర నాయకుడు శ్రీ పి. సుందరయ్యకు హామీ యిచ్చివున్నారు.

(ప్రభుత్వ నిర్ణయంతో దినసరి వేతనాలు తెచ్చుకుంటున్న కార్మికులకు ప్రావిడెంటు ఫండ్ మున్నగు సౌకర్యాలు లభిస్తాయి.

ఎగుమతి-దిగుమతి విధానంపై చర్చ

దిగుమతులలో కీలక పరిశ్రమలకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: ప్రభుత్వ వస్తుఎగుమతి-దిగుమతి విధానంగురించి, ఈనెల 12,13, తేదీలలో జరిగే ఎగుమతి-దిగుమతుల సలహామండలి సమావేశంలో సమీక్షిస్తారు. వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా అధ్యక్షతవహిస్తారు.

విదేశీద్రవ్య పరిస్థితి ఇంకా నిరాశాజనకంగావున్నా, ఎగుమతులు పెరిగేసూచనవున్నది. బకాయిల చెల్లింపు పరిస్థితి మెరుగంత ఆధ్వాన్నంగాలేదు. అందువల్ల సెప్టెంబరు—మార్చి లైసెన్సింగు కాలంలో దిగుమతులలో పెద్దకోతలేమీ వుండవు. పైగా వీటి విషయంలో యంత్రపరిశ్రమలకు, కీలక పరిశ్రమలకు, ఎగుమతులకు వీలునిచ్చే పరిశ్రమలకు, ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దేశంలో ఉత్పత్తిపెరగాలకు ప్రోత్సాహం ఇవ్వడం, వుత్పత్తి పెంచడం, ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడం, దీని లక్ష్యం.

కరువుభత్యాన్ని జీతంలో కల్పడానికి సూత్రప్రాయంగా అంగీకారం

ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 3:

అధికధరల భత్యాన్ని జీతములో కలిపి "అధికధరల జీతము" అని పిలవడానికి కార్మికసంఘాల ప్రతినిధులు కోరిన కోర్కెను సిద్ధాంతరీత్యా ప్రభుత్వము అంగీకరించిందనీ పి. డబ్ల్యు. డి. కార్మికసంఘాలవారు కోరిన కోర్కెలు చాలా వరకు ప్రభుత్వము అంగీకరించిందనీ ఆర్థికమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

పి. డబ్ల్యు. డి. కార్మికులు, విద్యుచ్ఛక్తి బోర్డుక్రింద పనిచేసేవారు కోరుతున్న కోర్కెల పరిశీలనకు సచివాలయంలో ఆర్థిక మంత్రిగదిలో ఇవాళ ఒక సమావేశము జరిగింది. దానికి పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ అబ్బాసీ. పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు, అదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ, నరసింహారావు, విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు చిఫ్ ఇంజినీర్లు శ్రీ కె. లక్ష్మీపతి, శ్రీ తిమ్మాబేరావు ప్రభృతులు హాజరయ్యారు.

ఈ సమావేశము వారిని కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ జి. నంజీవరెడ్డి కలిసి కనీసము అయిదేసి రూపాయల చొప్పున అధికధరల భత్యాన్ని పి. డబ్ల్యు. డి. కార్మికులకు బోర్డు పనివారికి ఇవ్వాలనీ, జీవన మూల్యసూచి బట్టి అధికధరలభత్యము పుండాలనీ, 300 కార్మికులకు ఒక చౌకధర దుకాణము వుండాలనీ, నష్టమువచ్చే సంస్థల్లోగూడా కార్మికులకు బోనసు కనీసము 4% వుండాలనీ లాభమువచ్చే సంస్థలలో బోనసు కమిషన్ సిఫార్సుల సమసరించి చెయ్యాలనీ విన్నవించారు. కార్మిక మంత్రికూడా శ్రీ సంజీవరెడ్డి ఈ కోర్కెలు చెప్పారు.

ఈ కోర్కెలను తీర్చుకొనడానికి రామగుండంలోను, సచివాలయం ఎదుట మొత్తము అయిదుగురు కార్మికులు సత్యాగ్రహము చేస్తున్నారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

అయిదేసి రూపాయలు చొప్పున కార్మికులకు ఇస్తే పి. డబ్ల్యు. డి. లో రు 8 లక్షలు, ఆర్. టి. సి. సిబ్బందికి రు 8 లక్షలు వ్యయమవుతుందని అంచనా వేశారనికూడా శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

బ్లాకు స్థాయిలో చౌకదుకాణాలు

రాష్ట్ర ఉపాధ్యాయ సమితి సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 2: బ్లాకు స్థాయిలో చౌకధర దుకాణాలను ఏర్పాటుచేసి ఆకలిబాధనుండి ఉద్యోగులను రక్షించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయసమితి కార్యవర్గము సూచించింది. పట్టణాల్లోనేగాక ఉపాధ్యాయులు పనిచేసే పల్లెల్లో కూడా కొరత ఏర్పడి ఆహారధాన్యాలు లభ్యముగానందున కార్యవర్గము ఈ చర్యను కోరింది.

శ్రీ జి. ముత్తారెడ్డి అధ్యక్షతను ఆగస్టు 31 వ జరిగిన సమావేశములో కరువుభత్యమును వెంటనే రు. 20 లు పెంచాలనీ, సెప్టెంబరు 4 లోగా ముఖ్యమంత్రి తమ కనీస కోర్కెలను అంగీకరించకపోతే ప్రత్యక్ష చర్యకు దిగాలని కార్యవర్గము నిశ్చయించింది. సెప్టెంబరు 4 వ ఉపాధ్యాయుల సంరక్షణ దినము 5 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినము జరపాలని కూడా కార్యవర్గము నిశ్చయించింది.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 36

Applications are invited for undermentioned posts. Age as on 1.1.64 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23×10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 p (Rs. 1.87 p for Scheduled Castes and Scheduled Tribes) 5th October, 1964 (19th October, 1964 for applicants from abroad).

Posts at S. Nos. 1, 13, 16, 17 and 26 permanent but appointment to be made on temporary basis. Posts at S. Nos. 2, 5, 8, 9, 10, 11, 14, 15, 20, 21, 22, 24, 25 and 27 temporary but likely to continue. Posts at S. Nos. 3, 4, 6, 7, 12, 18 and 23 temporary but likely to be made permanent. Posts at S. No. 19 temporary.

Post at S. No. 3 and one post at S. No. 11 reserved for Scheduled tribes; Posts at S. Nos. 8 and 17, four posts at S. No. 11, one post at S. No. 19 and one post at S. No. 25 reserved for Scheduled Castes; If such suitable candidates available; otherwise treated as unreserved.

1. **ONE DEPUTY DIRECTOR, NATIONAL FILARIA CONTROL PROGRAMME, NATIONAL INSTITUTE OF COMMUNICABLE DISEASES, DELHI, CATEGORY B, CENTRAL HEALTH SERVICE.** Pay Rs. 1300—60—1600—plus non-practising allowance @ 25% of pay. Private practice of any kind not allowed. Age 50 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Public Health e.g., M.D., with Public Health, D.Sc., Dr. P.H., M.P.H., D.P.H., D.T.M. & H, or equivalent. (iii) Training in Malaria/Filaria. (iv) Twelve years' standing in the profession with extensive experience in teaching/research in Filaria/Malaria.

2. **ONE OFFICER ON SPECIAL DUTY (C.G.H.S.), DIRECTORATE GENERAL OF HEALTH SERVICES.** Pay Rs. 675—35—850—40—1050. Private practice of any kind not allowed. Age 45 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Training in Public Health Administration or Hospital Administration, particularly, in the field of Health Insurance or National Health Service. (iii) At least seven years' standing in the profession with at least five years' experience in the field of medical relief.

3. **ONE MEDICAL OFFICER, NATIONAL TUBERCULOSIS INSTITUTE, BANGALORE, CATEGORY D, CENTRAL HEALTH SERVICE.** Pay Rs. 425—25—450—30—600—35—705—EB—35—950 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. Private practice of any kind not allowed. Age 35 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) (a) Post-graduate qualification in Tuberculosis or Public Health e.g., M.D., M.R.C.P., F.R.C.S., M.S., M.D., with Public Health, D.Sc., Dr. P.H., *OR* (b) T.D.D., D.T.D., M.P.H., D.P.H., D.T.M. & H., L.P.H., D.I.H., or equivalent. (iii) At least three years' standing in the profession in a responsible position connected with the speciality in case of (ii) (a) and at least five years' standing in the profession with at least three years' work in a responsible position connected with the speciality in case of (ii)(b).

4. **ONE LECTURER IN PREVENTIVE AND SOCIAL MEDICINE, MAULANA AZAD MEDICAL COLLEGE, NEW DELHI.** Will be included in Category E of Central Health Service. Pay Rs. 530/- in the scale of Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. Private practice of any kind not allowed. Age 30 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Public Health e.g., M.D., with Public Health, D.Sc., Dr. P.H., M.P.H., D.P.H., D.T.M. & H, or equivalent. (iii) At least three years' standing in the profession in a responsible position connected with the speciality in case of (ii) (a) and at least five years' standing in the profession with at least three years' work in a responsible position connected with the speciality in case of (ii)(b).

5. **ONE LADY MEDICAL OFFICER, LACCADIVE, MINICOY AND AMINDIVI ISLANDS, MINISTRY OF HEALTH.** Will be included in Category E of Central Health Service. Pay Rs. 325—25—500—30—590—EB—30—800 plus special pay @ 40% of basic pay for period of duty in the Islands. Non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. Private practice of any kind not allowed. Age 30 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Two years' experience as House Surgeon or in private practice or in Public Health.

6. **ONE ASSISTANT SURGEON, GRADE I (SPECIALIST IN CHILDREN'S DISEASES), ANDAMAN AND NICOBAR ADMINISTRATION.** Will be included in Category E of Central Health Service. Pay Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. and Andaman Special pay @ 33⅓% of basic pay to persons recruited/deputed from the mainland and posted in South Andamans. If posted to Middle/North Andamans and Nicobar special pay @ 40% or 45% respectively will be admissible. Private practice of any kind not allowed. Age 30 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) At least two years' experience as House Surgeon or in private practice.

7. **ONE LADY MEDICAL OFFICER (ASSISTANT SURGEON GRADE I), HATHIBARKALA DISPENSARY (M.P.), DEHRA DUN (UTTAR PRADESH), SURVEY OF INDIA DEPARTMENT.** Pay Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. Private practice of any kind not allowed. Age 35 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions specified in Section 13(3) of the Act. (ii) About two years' experience as House Surgeon or in private practice or in public health.

8. **ONE CIVIL ASSISTANT SURGEON (GRADE I), DELHI MILK SCHEME.** Pay Rs. 325—25—500—30—590—EB—30—800 plus non practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. Private practice of any kind not allowed. Age 35 years and below. Qualifications essential (i) Second class M.Sc. degree in Horticulture or in Agriculture or Botany with specialisation in Horticulture of a recognised University or equivalent or Associateship I.A.R.I. in Horticulture. (ii) About five years' research experience in Horticulture as evidenced by published papers. (iii) Knowledge of Herbarium methods and regional flora of India and experience of field collection.

9. **ONE SPECIAL OFFICER I.A.R.I. NEW DELHI, MINISTRY OF FOOD & AGRICULTURE.** Pay Rs. 1100—50—1400. Age 50 years and below. Qualifications essential (i) M.Sc. degree in Chemistry or Soil Science or in Agricultural Chemistry or Agriculture or Associate I.A.R.I. in Soil Science and Agricultural Chemistry. (ii) About ten years' research experience in Soil Chemistry, Soil Fertility, Soil Classification, Soil Survey and Land Utilisation, as evidenced by published papers.

10. **ONE SENIOR INSPECTION OFFICER, CENTRAL INSTITUTE OF FISHERIES TECHNOLOGY, ERNAKULAM, MINISTRY OF FOOD AND AGRICULTURE.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) M.Sc. in Chemistry or Food Technology or equivalent. (ii) About three years' experience in inspection and analysis of fish or other food products.

11. **EIGHTEEN INSPECTION OFFICERS, CENTRAL INSTITUTE OF FISHERIES TECHNOLOGY, ERNAKULAM, MINISTRY OF FOOD AND AGRICULTURE.** Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Degree in Chemistry or Food Technology of recognised University. (ii) About two years experience in inspection and analysis of fish or other food products.

12. **ONE REGIONAL BOTANIST (HORTICULTURE), BOTANICAL SURVEY OF INDIA, MINISTRY OF EDUCATION.** Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) Second class M.Sc. degree in Horticulture or in Agriculture or Botany with specialisation in Horticulture of a recognised University or equivalent or Associateship I.A.R.I. in Horticulture. (ii) About five years' research experience in Horticulture as evidenced by published papers. (iii) Knowledge of Herbarium methods and regional flora of India and experience of field collection.

13. **ONE RESEARCH OFFICER, FOREST RESEARCH INSTITUTE AND COLLEGES, DEHRA DUN.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) First or Second class M.Sc. degree in Botany or equivalent. (ii) About two years' research/practical experience in Wood Anatomy.

14. **ONE FRUIT AND VEGETABLE SPECIALIST, DELHI ADMINISTRATION, DELHI.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 40 years and below. Qualifications essential (i) Degree in Botany or Agriculture or Horticulture. (ii) About five years' practical experience in rural extension including vegetable and fruit production.

15. **ONE ASSISTANT RESEARCH OFFICER (BIOLOGIST) ALL INDIA INSTITUTE OF HYGIENE AND PUBLIC HEALTH, CALCUTTA.** Pay Rs. 350—25—500—30—590—EB—30—680. Age 40 years and below. Qualifications essential: Master's degree in Botany or Zoology or Microbiology *OR* Master's degree in Chemistry with Biochemistry as a special subject, and Botany or Zoology as one of the subjects in B.Sc.

16. **ONE RESEARCH OFFICER, FOREST RESEARCH INSTITUTE AND COLLEGES, DEHRA DUN.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) First or Second class M.Sc. Degree in Physics or Applied Physics or Chemistry or Applied Chemistry. (ii) About two years' research/practical experience in Applied Heat or General Mechanics.

17. **ONE LECTURER IN PHYSICS, DHANVANTRI MEDICAL COLLEGE, PONDICHERRY.** Pay Rs. 530—30—650. Age 35 years and below. Qualifications essential (i) M.Sc. degree in Physics or equivalent. (ii) About three years' teaching experience in a University or College.

18. **ONE SENIOR RESEARCH OFFICER (ENTOMOLOGY), FOREST RESEARCH CENTRE, COIMBATORE, MINISTRY OF FOOD AND AGRICULTURE.** Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's Degree in Zoology or Agriculture with specialisation in Entomology, or in Entomology or Associateship of I.A.R.I. in Entomology. (ii) About five years' research experience in the study of Insect Pests, preferably of trees and cut timber as evidenced by published papers.

19. **TWO ASSISTANT RESEARCH OFFICERS IN THE FARAKKA BARRAGE PROJECT, MINISTRY OF IRRIGATION AND POWER.** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. (A project Allowance according to rules will be given when employed on construction site). Age 45 years and below for all including Govt. servants. Qualifications essential (i) B.Sc. with honours in Physics/M.Sc. in Physics/Diploma or Degree in Civil Engineering from a recognised University/Institution. (ii) Experience of about 4 years for B.Sc. honours/2 years for M.Sc./one year for Diploma or Degree holders in Civil Engineering in a research Institute/Laboratory in Concrete/Soil work.

20. **ONE SPECIALIST (FARM MANAGEMENT), DEPARTMENT OF AGRICULTURE, MINISTRY OF FOOD AND AGRICULTURE.** Pay Rs. 1100—50—1400. Age Preferably below 50 years. Qualifications essential (a) At least Second Class Master's Degree in Economics, or at least Second Class M.Sc. (Agriculture) Degree in Agricultural Economics of a recognised University or equivalent qualifications. (b) About seven years' experience of conducting and guiding research, in a responsible capacity, in a University or Institute of Training and Research and/or Government Office in the field of Agro-Economic problems with special reference to Production Economics relating to Agriculture.

21. **ONE PROFESSOR OF ANCIENT INDIAN CULTURE (HISTORY), INDIAN AID MISSION, NEPAL. CLASS I EX-CADRE POST UNDER THE MINISTRY OF EXTERNAL AFFAIRS.** Pay Rs. 1000—50—1500 plus allowances e.g., Foreign Allowance, Children's education allowance, Outfit allowance, Winter allowance as admissible to I.A.M. personnel Nepal. Age 45 years and below. Qualifications essential (i) A first class Master's degree in Ancient Indian History and Culture or in Archae

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ చతుర్దశి 1964 సం॥ సెప్టెంబర్ 5 శనివారం శ॥ చతుర్దశి ప. 11-55; మఘ రా 10-9; వర్జ్యం ప. 10-47 ల 12-18 కు; వర్జ్యం తె. 5-51 ల. బ॥ అమావాస్య సెప్టెంబర్ 6 ఆదివారం ఆ॥ అమావాస్య ప.10 4; పూర్వఫల్గుణి రా. 9-14; శేష వర్జ్యం 7-23 కు; వర్జ్యం తె. 4-19 ల 5-53 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరివార యుత్పీయము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ చతుర్దశి
శనివారం

స్వరణ్ సింగ్ కృషి

భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఇరుగు పొరుగు దేశాలలో సాగిస్తున్న సౌహార్ద యాత్రలలో నేపాల్ ఆఫ్ఘనిస్థాన్‌ల యాత్రలు ఫలించినట్లే ఇప్పుడు బర్మా యాత్ర కూడా సంపూర్ణంగా ఫలించనున్నట్లు తెలియడం సంతోషప్రదమైన విషయం. నేపాల్‌కు భారతదేశానికి ఉన్న విభేదాలు ఏనాడో తొలగిపోయాయి; ఆఫ్ఘనిస్థాన్‌కు భారత దేశానికి ఎన్నడూ ఎటువంటి విభేదాలు లేవు; కనుక ఆ దేశాలలో సర్దార్ స్వరణ్‌సింగ్ చర్చలు ఫలించడంలో ఆశ్చర్యం లేదు కాని బర్మాకు భారతదేశంపట్ల ఇటీవల కొన్ని అపోహలు ఏర్పడి ఉన్నందున ఆ రెండు దేశాలనంబంధాలు అంత ఇదిగా లేని పరిస్థితిలో, సర్దార్ స్వరణ్‌సింగ్‌కు బర్మా నాయకులకు రెండు గంటల సేపు మాత్రమే జరిగిన చర్చలలో అపోహలన్నీ తొలగిపోయి, మరింత సౌహార్దం ఏర్పడటం విశేషమనే చెప్పాలి. సర్దార్ స్వరణ్‌సింగ్ బర్మా సందర్శనం ఉభయదేశాల సంబంధాలలో ఒక ప్రముఖ సంఘటనగా అభిజ్ఞులు వర్ణిస్తున్న దిందుకే.

బర్మా, భారత నాయకుల చర్చలు ఇంత త్వరగా ఫలోన్ముఖమవడానికి భారత విదేశాంగమంత్రి చాకచక్యంతో పాటు బర్మామంత్రుల సౌరవ కూడా ప్రశంసనీయం. వివాదగ్రస్త విషయాలలో మామూలుగా పాటించే దౌత్యమర్యాద పక్కకు నెట్టి ఆయాసమస్యలపట్ల భారతివైఖరిగురించి తమ మనస్సులో ఉన్నదిదున్నట్లు బర్మా నాయకులు నిర్మొగమాటంగా చెప్పడం, స్వరణ్‌సింగ్‌కూడా అంత నిర్మొగమాటంగా భారత వైఖరిని వివరించడంవల్ల పరిస్థితి తేలిక్కైంది. పైగా ఇవి ఏఆధారం లేని అపోహ లవడంచేత అరమరికలు లేని చర్చలు జరిగినప్పుడు ఇవి తొలగిపోవడం సహజం.

బర్మా భారత దేశాలకు ఇంత త్వరగా ఏకాభిప్రాయం కుదరడానికి మరో ముఖ్యకారణం అనాదిగా ఏటిమధ్య ఏర్పడి ఉన్న సౌహార్దభావం చెడకుండా ఉండటమే. ఈ రెండూ భౌగోళికగానే గాక చారిత్రికంగాకూడా సన్నిహితమైన దేశాలు; తాటస్థ్యం; శాంతి,సహజీవనం-ఏటివి దేశాంగ విధానానికి ప్రధానమైన ఆలంబనాలు. కనుకనే అనేక అంతర్జాతీయ సమస్యలపై ఈ రెండు దేశాలవైఖరి దాదాపు ఒక్కటే. విశేషించి బర్మా భారత దేశాలకు ఒండొంటిపట్ల ఉన్న గౌరవం అమేయం. భారతదేశం ఎల్లప్పుడూ బర్మాను సోదరతుల్యమైన దేశంగానే పరిగణిస్తూ ఉంది. బర్మా జాతీయ స్వాతంత్ర్య సమరమప్పుడు భారత ప్రజలు చూపిన సానుభూతి, నైతికంగా ఇచ్చినమద్దతు అందరికీ తెలిసినదే. అలాగే స్వాతంత్ర్యం లభించినపిమ్మట కేరెన్‌ల తిరుగుబాటు ఫలితంగా బర్మా అంతర్యుద్ధంతో ఛిద్రమైపోనున్న పరిస్థితిలో, భారత ప్రభుత్వం బర్మాకు ఆయుధ సహాయం చేయడం, ఆర్థికంగా బర్మా ఇబ్బందిని గమనించి, మనకు ఇవ్వ తేలిన ఋణాన్ని మాఫీ చేయడం ఎవ్వరూ ఎరుగనిదికాదు. ఉనూ ప్రభుత్వ పతనానంతరం భారత దేశంతో బర్మా సాన్నిహిత్యం కొంత తగ్గినట్లు కన్పించినా, ఇప్పుడు అధికారంలో ఉన్న నెవిన్ ప్రభుత్వం కూడా వెనుకటి స్నేహాన్ని నిలబెట్టుకోడానికి ప్రయత్నిస్తూ వచ్చిన సంగతి కాదనలేం. చైనా భారత సరిహద్దు వివాదం పరిష్కారానికై కొలంబో రాజ్యాల సభ జరిగినప్పుడు ఆ సభలో నెవిన్ నిర్వహించిన పాత్ర జగద్విదితం. ఈ సంవత్సరం మొదట్లో చౌఎన్‌లై బర్మా సందర్శించేముందు. భారత చైనాలమధ్య రాజీ సాధించేందుకై నెవిన్ స్వయంగా ఢిల్లీవచ్చి నెహ్రూతో చర్చలు జరిపి వెళ్లిన సంగతి కూడా మనకు తెలుసు. రాజీ సాధించలేక పోయారంటే అది చైనా మొండివైఖరి వల్ల నేగాని నెవిన్ ప్రయత్న లోపంవల్ల కాదు.

ఇటువంటి దేశాలమధ్య ఇటీవల కొన్ని అభిప్రాయభేదా లేర్పడ్డాయంటే అందుకు నెవిన్ ప్రభుత్వ సోషలిస్టు విధానాలే ముఖ్యకారణం. బర్మాలో వ్యవసాయ భూమిని, బ్యాంకులను, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని, చిన్నచిన్న దుకాణాలను జాతీయం చేయడంవల్ల ఎక్కువగా దెబ్బతిన్నది భారతీయులే. ఇలా జాతీయంచేసిన వ్యాపార సంస్థలకు, ఆస్తిపాస్తులకు పరిహారం చెల్లించకుండా, ఆఖరికి చరాస్తినికూడా వెంట బెట్టుకొని పోవీలు లేకుండా 3 లక్షలమంది భారతీయులను దేశం నుండి బర్మా ప్రభుత్వం తరిమివేస్తున్నందున, భారతీయులపట్ల విచక్షణ పాటించి ద్వేషభావంతో సోషలిస్టు విధానాలను అమలు జరుపుతున్నదని మనం అనుమానించడంలో తప్పు లేదు. తమ చర్యలవల్ల కలిగిన ఇబ్బందులు గమనించకుండా, బర్మాలో సోషలిస్టు విధానాన్ని భారత ప్రభుత్వం, ప్రజలు వ్యతిరేకిస్తున్నారని నెవిన్ ప్రభుత్వం అభిప్రాయపడటంలో అర్థం లేదు. ఈ సమస్యను స్వరణ్ సింగ్ బర్మా నాయకులతో చర్చించి, సోషలిస్టు విధానం పట్ల మన కెలాంటి వ్యతిరేక భావం లేదని, అది పూర్తిగా బర్మా ఆంతరంగిక విషయమని స్పష్టం చేస్తూ బర్మా నాయకుల అపోహ తొలగించి మంచిపని చేశారు. బర్మా నుంచి వచ్చే లక్షలాది భారతీయులను స్వీకరించడానికి మనం సిద్ధంగానే ఉన్నాం. అయితే వారు సర్వస్వం కోల్పోయి రిక్తహస్తాలతో అభాగ్యులవలె రారాదని, మాత్రమే మనం కోరుతున్నాం; ఇప్పుడు బర్మా నాయకులు తామిచ్చిన హామీ ప్రకారం సానుభూతితో పరిశీలించి ఈ సమస్య సమరసంగా పరిష్కార మవడానికి తోడ్పడితే; ఉభయ దేశాల స్నేహం చిరస్థాయి అవుతుంది.

విజయవాడ గృహదహనాల కేసులు:

తెల్లవారగట్ల అమీనాబీ ఇంటి పరిసరాలలో ముద్దాయిలు

ప్రాసిక్యూషన్ సాక్షుల వివరణ: 14 వ తేదీనుంచి పోతరాజు పై కేసు విచారణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) బందరు, సెప్టెంబరు 2:

"జూన్ 10 వ తేదీ తెల్లవారగట్ల సుమారు 4 గంటలకు, భ్రమరాంబపురానికి, భాస్కరరావుపేటకు మధ్యనున్న ట్రంకురోడ్డుపై ఉత్తరంనుంచి దక్షిణానికి ముద్దాయిలు వెంకటరత్నం, సుబ్బారావు, రజాక్ ముగ్గురూ రావడం చూశాను. ముద్దాయిలు కట్టనుంచి మెట్లమీదుగా దిగి భ్రమరాంబపురం వైపు తూర్పుగా వెళ్ళి, లక్ష్మీపతిశాస్త్రి యింటివద్ద దక్షిణం వైపు మలుపు తిరిగారు. మేము ముద్దాయిలను చూసినప్పుడు వారు అమీనాబీ యింటికి 2-3 గజాలదూరంలో వున్నారు" అని కృష్ణలంక గృహదహనాల కేసుల విచారణలో ప్రాసిక్యూషన్ 4 వ సాక్షి శ్రీ నందిగామ కనక సీతారామయ్య చెప్పారు.

కట్టవద్ద ముద్దాయిలను చూడటం, వారు శాస్త్రిగారింటివైపు దక్షిణంగా మలుపు తిరగడాలను సాక్షి శ్రీ పొట్లూరి వెంకటరత్నం వివరించారు.

కృష్ణలంక గృహదహనాలకు సంబంధించిన కేసుల విచారణను నేడు ఆరవఅజ్ఞ స్పెషల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ సి. వి. అవధాని కొనసాగించారు. నేడు నిన్నటి రెండవకేసు విచారణ కొనసాగింది.

ప్రారంభంలో ఈ కేసులో ప్రాసిక్యూషన్ నాలుగవ సాక్షి శ్రీ నందిగామ కనకసీతారామయ్య ప్రాసిక్యూషన్ వ్యాయవాది శ్రీ కె. వి. రావు వయ్య ప్రశ్నలకు జవాబు చెప్పారు.

"నేను కృష్ణలంకలో డ్రయివరు పేటలో 1938 నుంచి ఉంటున్నాను. నేను సొంత ఇంట్లోనే ఉంటున్నాను. ఈ పేట కట్టకు దక్షిణంగా ఉంది. నేను లారీ వోనరును. నేను పదవ మండల కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షునిగా గత మే వెలో ఎన్నికయ్యాను. 1959 లో కూడ ఈ పదవికి ఎన్నికై 1964 వరకు ఈ పదవిలో ఉన్నాను. కృష్ణలంకలోని పేటలన్నీ పదవ మండలంలోనే ఉన్నాయి. 28, 29, 30 వార్డులు ఈ మండలం క్రిందికి వస్తాయి.

"ముద్దాయిలు ముగ్గురినీ ఎరుగుదును. వారు ముగ్గురూ కమ్యూనిస్టుపార్టీకి చెందిన వారే. కృష్ణలంకలో వెంకటరత్నం ఆ పార్టీ నాయకుడు. 4—5 మాసాల క్రిందట ఆ పార్టీలో చీలికలు వచ్చి, అతివాద, మితవాద వర్గాలు ఏర్పడ్డాయి. ముద్దాయిలు మితవాద వర్గానికి చెందినవారు. కృష్ణలంకలో అతివాద వర్గం నాయకుడు అయితా రాములు.

"8—6—64 న ఈ ఉభయ వర్గాలకు కొట్లాట జరిగినదని విన్నాను. కమ్యూనిస్టులు ఇళ్లు తగలబెడతారని జూన్ 9 న కృష్ణలంకలో పుకారు బయలుదేరింది. 9 వ తేదీ రాత్రి ఒంటిగంట సమయంలో ముద్దాయి సుబ్బారావు ఇళ్లు కాలిపోయినసంగతి నాకు తెలిసింది. ఆ సమయంలో నేను మా యింటి వద్దనే ఉన్నాను. ఇళ్లు తగలబడి పోతున్నాయని కేకలు వినిపించాయి. అప్పుడు ఇంట్లోంచి బయటకు వచ్చి భ్రమరాంబపురం వైపున మంటలు చూచాను. నేను ఇంటినుంచి అక్కడకు వెళ్లే సమయానికి మంటలు చల్లారిపోయాయి. కొక్కిలిగడ్డ సుబ్బారావు ఇళ్లు అప్పుడు తగలబడిపోయి ఉండడం చూశాను. ఆ ఇంటి వాసాలు, తాటాకులు కాలినవాటిని బయటికి లాగివేశారు. ఆ ఇంట్లో సామాను ఏదీ కాలిపోయిన గుర్తు లేదు. ఆ ఇంట్లో అసలు సామానే లేదు. అప్పుడు సుబ్బారావును చూశాను. అక్కడ ఇంకా విక్రమ ఉగాదిరావు, స్వామి ఎంబారిరెడ్డి, పొట్లూరి వెంకటరత్నం, కోట్ల కోటేశ్వరరావులను చూశాను. ఆ సమయంలో 200 మంది వరకు జనం పోగయ్యారు. ఎలా తగలబడిందని మాలో మేము అనుకున్నాం. కమ్యూనిస్టులలోని ఉభయ పార్టీలవారు తగాదాల వల్ల అహాయిత్యానికి పాల్పడ్డారని అక్కడకు చేరినవారు అనుకున్నారు. అప్పుడు మేము అయిదుగురమూ ఆకెరి సూర్యనారాయణగారింటికి వెళ్లాం. అప్పుడు రాత్రి 2 గంటలయింది. ఇళ్లు తగలబెడతారన్న పుకారు ఉంది. ఈ విషయంలో మనం ఏమి చేయాలి అని సంప్రదించుకున్నాం. మరునాడు ఉదయం పది గంటలకు ఇతర కాంగ్రెస్‌వాదులను పిలిపించి, ఆలోచిద్దామనుకున్నాం. తర్వాత, నేను, ఉగాది, బాలిరెడ్డి, వెంకటరత్నం (సాక్షి), కోటేశ్వరరావు సుమారు 4 గంటలకు సూర్యనారాయణగారి ఇంటినుంచి మా యిళ్లకు బయలుదేరాం. భ్రమరాంబపురానికి భాస్కరరావు పేటకు మధ్యనున్న ట్రంకురోడ్డును మేము ఎక్కబోతూండగా ముద్దాయిలు వెంకటరత్నం, సుబ్బారావు, రజాక్ ముగ్గురూ ఆ రోడ్డుపై ఉత్తరం నుంచి దక్షిణానికి రావడం చూశాను. వారిని 15 గజాల దూరంలో చూశాం. అక్కడ విద్యుద్దీపం ఉంది. అందువల్ల వారిని గుర్తుపట్టాం. మేము కట్ట ఎక్కి ఉత్తరానికి పోయాం. అప్పుడు ముద్దాయిలు కట్టనుంచి మెట్ల మీదుగా దిగి భ్రమరాంబపురంవైపు తూర్పుగా వెళ్లి లక్ష్మీపతి శాస్త్రిగారి ఇంటివద్ద దక్షిణం వైపు మలుపు తిరిగారు. మేము మా ఇళ్లకు వెళ్లాం.

"మరునాడు ఉదయం జూన్ 10 వ తేదీన భ్రమరాంబపురంలో ఇళ్లు తగలబడడం తెలుసు. అప్పుడు సుమారు వేయి ఇళ్లు కాలిపోయాయి. మా యిల్లు కూడ తగలబడిపోయింది. భ్రమరాంబపురం, డ్రయివరుపేట, వాయుదుపేటలలో ఇళ్లు కాలిపోయాయి. మా సామాను కూడ పోయింది. ఆరోజు నిన్ను లక్ష్మీపతి శాస్త్రిగారి యింటికి తూర్పున ఉన్న అమీనాబీ యింట్లోనుంచి బయలు దేరిందని విన్నాను. ఆ స్థలాన్ని కట్టమీద నుంచి 30—40 గజాల దూరం నుంచి చూశాను.

"కట్టనుంచి అమీనాబీ యింటి గుమ్మం కనిపిస్తుంది. 10 వ తేదీ ఉదయం 4 గంటలకు మేము ముద్దాయిలను చూసినప్పుడు వారు అమీనాబీ యింటికి 2—3 గజాల దూరంలో ఉన్నారు. 4—5 రోజుల తర్వాత సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరుగారు నన్ను విచారించారు."

క్రాస్‌పరీక్షకు సమాధానం

అనంతరం ముద్దాయి తరపు న్యాయవాది శ్రీ నిన్నమనేని లింగయ్య చౌదరి క్రాస్ పరీక్షగా సాక్షి ఇలా చెప్పారు: "నేను అమీనాబీ కాలిపోయిన ఇంటిని కట్టనుంచే చూశాను కాని అక్కడికి వెళ్లలేదు. ఆ ఇంటిని చూసినప్పుడు సాయంకాలం 4—30, 5 గంటలు అవుతుంది. కమ్యూనిస్టుపార్టీలో ఎవరు అతివాద, మితవాద వర్గాలకు చెందుతారో నాకు స్వయంగా తెలియదు. ఇతరులు చెపితే తెలిసిన విషయాలు. ఎవరే వర్గమో నాకు వ్యక్తిగతంగా తప్ప మా పార్టీ పరంగా తెలిసికోవలసిన అవసరంలేదు. కమ్యూనిస్టు అయిన రామచంద్రరావు మున్సిపల్ కౌన్సిలర్‌గానే పని చేస్తున్నాడు. ఆయన అతివాదో, మితవాదో తెలుసుకోలేదు.

9 రాత్రి సంఘటన: కాంగ్రెస్‌వారి ఆందోళన

"9వ తేదీ రాత్రి ఇళ్లు తగలబడడానికి నిప్పు ఎలా అయిందో తెలిసికొందామని అక్కడికి వెళ్లాను. నిప్పు ఏ వైపు అంటుకున్నదో చూశాను. అక్కడికి మా ఇళ్లు ఒక ఫర్లాంగు లోపు వుంది.

"ముద్దాయిలతో నేను మాట్లాడుతాను. 9వ తేదీ రాత్రి సుబ్బారావును కాలిన ఇంటివద్ద చూశాను కాని ఆతనిని మాట్లాడించలేదు. నుంచ ఎలావచ్చిందని ఆయనను అడగలేదు. సుబ్బారావు ఇంటికి చుట్టుప్రక్కల ఉన్న ఇళ్లవారిని ఏదీ విచారించలేదు. కమ్యూనిస్టులే వారిలోవారు తగలబెట్టుకుంటున్నారనే విషయంలో నాకు సంతృప్తి కలగలేదు. ఆనలు నిప్పు ఎలా ప్రారంభమైందో తెలిసికోవాలనుకున్నాను. ఈ విషయాన్ని గురించి చర్చించడానికి సత్యనారాయణగారి ఇంటికి వెళ్లాం. ఆయన మా పార్టీ పెద్ద కనుక ఆయన ఇంటికి వెళ్లాం. ఇళ్లు తగలబడిపోయినప్పుడు సుబ్బారావువద్ద కొంత సామానువుంది. అవి నేలపై ఉన్నాయి. అవి సుబ్బారావు ఇంటిముందు ఊళ్ళాన్యముగా ఉన్నాయి.

"సూర్యనారాయణ గారింటికి వెళ్లిన తర్వాతకూడ సుబ్బారావు ఇళ్లు ఎలా తగలబడిందో మాకు తెలియలేదు. ఇళ్లు కాలకుండా చూసేందుకు జాగ్రత్తగా ఉండడానికి తప్ప సుబ్బారావు ఇళ్లుఎలా కాలిపోయిందో తెలుసుకుందామని 10న సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. సూర్యనారాయణగారింట్లో ఉండగా వలంటీర్లను పెట్టాలన్న నిర్ణయాన్ని మేము తీసుకోలేదు. ఆయనకూడ ఒక నిర్ణయం తీసుకుని మాతో చెప్పలేదు. తమ సామానులను తీసుకుని జాగ్రత్తగా ఉండమని సూర్యనారాయణగారు కాంగ్రెస్‌పార్టీవారిని హెచ్చరించలేదు. మమ్మల్ని జాగ్రత్తగా ఉండమని, మా పార్టీ వారి సందర్శనీ సామానులు జాగ్రత్తపరచుకోమని చెప్పమని సూర్యనారాయణగారు నలహా చెప్పినట్లు ఇన్స్పెక్టర్ గారితో నేను చెప్పాను. ఆయన నలహా విన్న తర్వాత ఆ ఇంటినుంచి వెళ్లిపోయాం.

సుబ్బారావు ఇళ్లు కాలిపోవడానికి "నిప్పు ఎలా ప్రారంభమైనదన్న విషయాన్ని ఇన్స్పెక్టరు వచ్చి నన్ను పరీక్షచేసేవరకు స్వయంగా శోధించలేదు. మరునాడు ఉదయం 10 గంటలకు మేము ఏర్పాటుచేయదలచుకున్న కార్యకర్తల సమావేశం జరుగలేదు. ఉదయం 4—30కు మునిసిపల్ స్పైరన్ కూస్తుంది. అందుచేత ఇన్స్పెక్టరుగారితో సుమారు 4—30కు సూర్యనారాయణ ఇళ్లు వదలమని చెప్పాను. మేము బందరు లాకు వద్దకు వచ్చేసరికి స్పైరన్ కూసింది.

"మేం ఇళ్లకు వెడుతుండగా ముద్దాయిలు కనిపించారు. కాని వారిని నిప్పు అంటుకున్న విషయమై అడగలేదు. ఆ రాత్రి ముద్దాయిలు కట్టదిగిన చోటికి, వారి పార్టీ ఆఫీసు దాదాపు ఒకటిన్నర ఫర్లాంగుల దూరం ఉంటుంది. అక్కడికి ఆఫీసు కనబడుతుంది.

"ఆ సంఘటన తర్వాత పట్టణంలోనివారంతా వచ్చినట్టే పట్టణ కాంగ్రెస్ నాయకులుకూడా కృష్ణలంక వచ్చి, చూశారు. కాంగ్రెస్ నాయకులు పదవ మండల కాంగ్రెస్ సంఘ నిర్వాహకులను కలిసికోలేదు.

"9వ తేదీ రాత్రి సుబ్బారావు ఇంటికి నేను వెళ్లేసరికే అక్కడ ఫైర్ ఇంజన్‌వుంది. సాకి పొట్లూరి వెంకటరత్నం కాంగ్రెస్‌లో పావలా సభ్యుడు. 1962 ఎన్నికలలో ఆయన పనిచేశాడు. కృష్ణలంక తగలబడిపోయినసాటికి 29, 30 వార్డులలో కమ్యూనిస్టుపార్టీకి మంచి బలం ఉంది. ఆ పార్టీవారిని సాధించడానికిగాను కాంగ్రెస్ పెద్దలంతా ఆలోచించిన తర్వాత నేను ఈ విధంగా సాక్ష్యం చెపుతున్నానడం నిజం కాదు"

ఆకెరి సూర్యనారాయణ సాక్ష్యం

తర్వాత అయిదవ సాక్షి శ్రీ ఆకెరి సూర్యనారాయణ ప్రాసిక్యూషన్ పరీక్షలో ఇలా జవాబు చెప్పారు. "భ్రమరాంబపురంలో 16 ఏళ్లు ఉన్నాను. భాస్కరరావు పేటలో మా ఇల్లు రోడ్డుకు వడమర 10—15 గజాల దూరంలో ఉంది. నేను 10వ మండల కాంగ్రెస్ సంఘ కోశాధికారిగా ఈ సంవత్సరం ఎన్నికయ్యాను. ముద్దాయి సుబ్బారావు ఇళ్లు కాలిపోయిన సంగతి ఆ రాత్రి 2 గంటలకు నాకు తెలిసింది. రాత్రి 2 గంటలకు బాలిరెడ్డి, ఉగాదిరావు, పొట్లూరి వెంకటరత్నం కనక సీతారామయ్య మా ఇంటికి వచ్చి జరిగిన విషయాలన్నీ నాతో చెప్పారు. వాళ్ల తగువుల వల్ల వాళ్ల ఇళ్లేకాదు, మన ఇళ్లుకూడా పోతాయేమిటి అని 4 గంటలవరకు మాలో మేము మాట్లాడుకున్నాం.

కాంగ్రెస్ పర్యవర్ల సమావేశాన్ని మరునాడు ఉదయం ఏర్పాటుచేసి, అందరినీ జాగ్రత్తగా ఉండమని చెప్పాలని నిర్ణయానికి వచ్చాం. తర్వాత ఆ అయిదుగురూ 4, 4—30 గంటల మధ్య మా ఇంటినుంచి వెళ్లిపోయారు.

మరునాడు ఉదయం భ్రమరాంబపురం, నాయుడు పేట, డ్రైవరు పేటలలో ఇళ్లు సుమారు వేయి కాలిపోయాయి.

"శిష్ట్లా లక్ష్మీపతిశాస్త్రిగారిని నేను ఎరుగుదును. ఆయన ఇళ్లు కట్ట అవతల భ్రమరాంబపురంలో ఉంది. మా ఇళ్లకు మధ్య 40—50 గజాల దూరం ఉంటుంది. ఆయన ఇళ్లుకూడ కాలిపోయింది. ఎమీరాబీని కూడా ఎరుగుదును. ఆమె శాస్త్రిగారింటికి వెనుక 5—6 గజాల దూరంలో ఉంది. ఆ ఇళ్లూ కాలిపోయింది. శాస్త్రిగారు ఆయన ఇళ్లు కాలిపోయాక, మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో ఆయన తన సామానును, కుటుంబీకులను తీసుకొని మా ఇంటికి వచ్చారు. ఆయన మా ఇంటివద్ద ఆశ్రయం అడగగా, మా ఇంటిప్రక్క పాకలో ఉండమన్నాను. ఈ పాక మా ఇంటి ఆవరణలోనే ఉంది.

"ఆ ఉదయం 10 గంటల వేళ కొక్కిలిగడ్డ సుబ్బారావు అమీనాబీ ఇంట్లోనుంచి వచ్చిన తర్వాత వెంటనే మంటలు పైకి లేచాయని శాస్త్రిగారు నాతో అన్నారు.

"అమీనాబీ అపరిచితుడు కమ్యూనిస్టుపార్టీలో పనిచేస్తుంది. ఆమె ముద్దాయి వెంకటరత్నంతో కలిసి తిరుగుతూ పార్టీ పనిచేసేది. 13వ తేదీన సి.ఐ.డి ఇన్‌స్పెక్టరు నా వద్దకు వచ్చారు."

అనంతరం డిఫెన్స్ వ్యాయవాది క్రాస్ పరీక్షకు సాక్షి ఇలా జవాబులు చెప్పాడు: "1962 ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టికి వోట్లు వేయమని భ్రమరాంబపురంలో ఆడవారిని అమీనాబీ అడగడం నేను చూశాను. నేను 1962లో భ్రమరాంబపురంలోనే ఉంటున్నాను. ఆమె భాస్కరరావు పేటలో ప్రచారం చేసిందీ, లేనిదీ తెలియదు. అసెంబ్లీ ఎన్నికలలో నేను కాంగ్రెస్‌పార్టీకి పనిచేశాను. ఆ ఎన్నికలు ఏ నెలలో జరిగాయో చెప్పలేను. అది ఏ కాంమోకూడ చెప్పలేను.

"నేను పదవ మండల కాంగ్రెసులో భ్రమరాంబపురం ప్రాంతంలో పెద్దగా వ్యవహరిస్తాను. నేను నాయకుడిని కాదు. వలంటీరును మాత్రమే. సీతారామయ్య మా ఇంటికి వచ్చినప్పుడు "సుబ్బారావు ఇళ్లు కాలిపోయింది. మేము వెళ్లేసరికి అర్పివేశారు. ఫైర్ ఇంజన్ అక్కడే ఉంది" అని చెప్పారు. కాని తామే అర్పివేసి వచ్చినట్లు వారు నాతో చెప్ప లేదు. నన్ను ఇన్స్పెక్టరుగారు విచారించినప్పుడు "వారంతా మా ఇంటికి వచ్చేవరకు మంటలు అర్పి ఇప్పుడే వస్తున్నాం" అని నేను చెప్పలేదు.

"ముద్దాయి సుబ్బారావు తల్లి నాకు తెలియదు. వా కెవరూ చెప్పలేదు. నేను తెలిసికోలేదు. సీతారామయ్య సార్ వచ్చి రాఘవమ్మ ఇళ్లు తగలబడిపోయినట్లు సుబ్బారావు చెప్పలేదు.

ముద్దాయిపై అనుమానం

"అమీనాబీ కమ్యూనిస్టుపార్టీకి పనిచేస్తుందనిఇన్స్పెక్టరుగారు నన్ను విచారణ చేసినవాటికి తెలుసు. అమీనాబీ ఇళ్లు తగలబడడానికి ముద్దాయి సుబ్బారావుపై అనుమానం ఉన్నట్లు లక్ష్మీపతిశాస్త్రిగారు చెప్పారు. నాకూ అదే అనుమానం కలిగింది. ఆ అనుమానం మరెవరితోనూ చెప్పలేదు. 10వ తేదీనుంచి పోలీసులు గృహదహనాలను గురించి విచారణచేసిన విషయం నాకు తెలియదు. పోలీసు అధికారులు ఆ ప్రాంతంలో 10 నుంచీ తిరగడం నేను చూడలేదు. 10 వ తేదీ సాయంకాలం 5 గంటలకు మా తమ్ముడు మంగళగిరిలో చనిపోయినందున అక్కడికి వెళ్లాను. నేను వెళ్లాక, సాయంకాలం 5 గంటలకు చనిపోయాడు. మరునాడు రాత్రి మా తమ్ముని శవాన్ని 6—30 గంటల ప్రాంతంలో పూడ్చి పెట్టాము. నేను మంగళగిరినుంచి 12వ తేది ఉదయం తిరిగి బెజవాడకు వచ్చాను. 11వ తేది రాత్రి ఆసుపత్రినుంచి మంగళగిరి వచ్చి, అక్కడ ఉన్నాను. టి.బి. శానిటోరియం బెజవాడ మంగళగిరి మధ్య ఉంది. ఇది మంగళగిరికి 1—1½ మైళ్ల దూరంలో ఉంది.

"ముఖ్యమంత్రి విజయవాడ వచ్చిన తర్వాత స్థానిక కాంగ్రెస్ వాదులు కమ్యూనిస్టులను ఈ కేసులో ఇరికించాలని నిర్ణయించి, తప్పుడు సాక్ష్యం ఇప్పిస్తున్నారని న్యాయవాది సూచించగా ఆ విషయం తమకు తెలియదని సాక్షి చెప్పాడు.

మొదటికేసు విచారణ

తరువాత ఒకటవ కేసును విచారణకు తీసుకున్నారు. దీనిలో పై ముగ్గురితోపాటు కొక్కిలిగడ్డ రాఘవమ్మకూడ ముద్దాయి.

ఈ కేసులో సాక్షి శ్రీ పొట్లూరి వెంకటరత్నం ప్రాసిక్యూషన్ ప్రశ్నలకు జవాబులు ఇస్తూ జూన్ 9వ తేది రాత్రి సుబ్బారావు ఇళ్లు కాలిపోవడం, బాలిరెడ్డి ప్రభృతులతో కలసి ఆకెరి సూర్యనారాయణగారింటికి వెళ్లడం, మరునాడు ఉదయం మీటింగు పెట్టాలనుకొని, 4 గంటల ప్రాంతంలో ఎవరిళ్లకు వారు తిరిగి వెళ్లబోతూండగా కట్టవద్ద ముద్దాయిలను చూడడం, వారు శాస్త్రిగారింటివైపు దక్షిణంగా మలుపు తిరగడం వివరించాడు. (ఈయన నిన్న రెండవ కేసులో చెప్పిన విషయాలనే తిరిగి నేడు చెప్పారు).

అనంతరం ముద్దాయిల న్యాయవాది శ్రీ కె.వి.శ్రీనివాసమూర్తి క్రాస్‌పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు:

"భ్రమరాంబపురంలో ముద్దాయి సుబ్బారావు ఉన్న ఇంటి ప్రాంతం నాకు 7—8 ఏళ్లుగా తెలుసు. సుబ్బారావు ఇంటి చుట్టు ఉన్న మనుషులను గుర్తుపట్టలేను. అతని ఇల్లు కట్టకు సుమారు 60 గజాల దూరంలో ఉంటుంది.

"కనకసీతారామయ్యగారి ఇంటికి మా ఇల్లు తూర్పు దిక్కున ఉంటుంది. ఈ ఇళ్లమధ్య దూరం 2 ఫర్లాంగు లుంటుంది.

జూన్ 9వ తేది రాత్రి సుబ్బారావు ఇళ్లు తగలబడడం, అక్కడకు వెళ్లడం, అక్కడ సీతారామయ్య ప్రభృతులను కలసికోవడం నిన్నటి క్రాస్‌పరీక్షలో చెప్పిన సంగతులే సాక్షి చెప్పాడు.

సుబ్బారావు ఇంటి పరిసరాలు

ఆయన ఇంకా ఇలా చెప్పాడు "ముద్దాయి సుబ్బారావు ఇంటికి తూర్పున బజారు ఉంది. తక్కిన మూడు చోట్లా ఇళ్లున్నాయి. ఉత్తరమున ఇంటికిప్రక్క ఒక చిన్న గోయి, దానిప్రక్క ఇళ్లు ఉన్నాయి. గోయి 4—5 గజాల దూరం ఉంటుంది. సుబ్బారావు ఇంటికి దక్షిణాన ఉన్న ఇంటికి ఆనుకుని దక్షిణంగా బజారు ఉన్నదో, లేదో తెలియదు. గోయి 4—5 గజాల చదరం ఉంటుంది. సుబ్బారావు ఇంటికి దక్షిణాన ఉన్న ఇంటికి ఆనుకుని దక్షిణంగా బజారు ఉన్నదో, లేదో తెలియదు. సుబ్బారావు ఇంటినుంచి ఉగాదిరావు ఇంటికి దక్షిణంగా వెళ్లారి. వీటి మధ్య 50—60 గజాల దూరం ఉంటుంది. ఉగాదిరావు ఇంటి ముఖద్వారం తూర్పు ప్రక్కగా ఉంటుంది. ఉగాదిరావు ఇళ్లు సుబ్బారావు బజారులోకాక వేరే బజారులో ఉన్నదనడం, ఈ రెండు ఇళ్లకు మధ్య 120—130 గజాల దూరం ఉంటుందని అనడం సరికాదు.

"9వ తేదీ రాత్రి సుబ్బారావు ఇంటికి నేను చేరగానే ఫైర్ ఇంజన్ వచ్చింది. మా మిత్రులను ఒక అరగంట తర్వాత కలిసికొన్నాను. అక్కడ మేము దాదాపు రెండు గంటలు ఉన్నాం. నేను వెళ్లేసరికి సుబ్బారావు, రాఘవమ్మల సామాను వారి ఇంటి బయట ఉంది. ముద్దాయి ఇంటికి ఎదుట 7—8 గజాల వీధి ఉంది. సుబ్బారావు ఇంటికి, దానికి దక్షిణంగా ఉన్న ఇంటికి మధ్య ఎంత దూరం ఉంటుందో చెప్పలేను.

"ఇళ్లు ఎలా కాలిందో నేను అక్కడ ఎవరినీ అడగలేదు. మిత్రులం కలిశాక, అక్కడ ఈ విషయమై ఏమీ సంప్రదించలేదు. సూర్యనారాయణగారిఇల్లు కట్టకు ఫర్లాంగున్నరలోపు దూరంలో ఉంది.

"సూర్యనారాయణగారింట్లో సుమారు 2 గంటలపాటు ఉన్నాం. ఇళ్లు కాలకుండా చూపాలనుకు-వాలంటీర్లను పేటలో పెట్టే విషయమై మరునాడు 10 వ ఉదయం 10 గంటలకు మీటింగు ఏర్పాటుచేసే నిర్ణయం తీసుకుందామనుకున్నాం. తనకు ఉదయం పనిఉన్నదనీ, పదింటికి మీటింగుకు వస్తామనీ, ఈలోగా అందరికీ కబురుపెట్టమనీ సీతారామయ్యగారు ఆకెరి సూర్యనారాయణగారితో చెప్పారు. అందుకు సూర్యనారాయణగారు సరే అన్నారు. మేము సూర్యనారాయణ

అవిశ్వాస తీర్మానాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి

చీలిపోయినవారితో రాజీ కూడదని కేరళ శాసనసభ కాంగ్రెస్‌పక్షం పట్టుదల

తిరువేంద్రం, సెప్టెంబరు 3: ప్రతికూలపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ధైర్యంగా ఎదుర్కొనవలసిందేననీ, కాంగ్రెసునుంచి చీలిపోయినవారితో రాజీ చేసుకోరాదనీ కేరళ శాసనసభ కాంగ్రెసు సభ్యులలో పలువురు అభిప్రాయపడినట్లు తెలిసింది;

కాంగ్రెసు నుంచి చీలిపోయిన వారి నాయకుడు కె. ఎం. జార్జి కొత్త నాయకుని అధ్వర్యాన కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడితే దానిని తాము బలపరుస్తామని అన్నారు.

ఈ రెండువర్గాల మధ్య నయోధ్య సాధించేందుకు మరొక ప్రయత్నంగా ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి శ్రీ ఎన్; కె. పాటిల్‌ను ఇక్కడికి పంపుతున్నాను. ఆయన రేపు ఇక్కడికి వస్తున్నారు.

కేరళ శాసనసభ కాంగ్రెస్‌నకు కార్యవర్గ సమావేశమూ, సర్వసభ్య సమావేశమూకూడా నేడు అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి. రాజగోపాలన్ సమక్షాన జరిగాయి. చీలిపోయినవారితో రాజీ పడటంగాని, మంత్రివర్గం రాజీనామా ఇవ్వటంగాని, మంత్రివర్గాన్ని ఏర్పరచటంగాని ప్రస్తుత సమయంలో అగదని ఈ రెండు సమావేశాలలోనూ పలువురు సభ్యులు గట్టిగా వాదించారట.

'మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని మీరు పలవా ఇచ్చారా' అని శ్రీ రాజగోపాలన్‌ని అడుగగా ఆయన ఇట్లా అన్నారు: నేను ఏ పలవా ఇవ్వలేదు. ఎవరో అలా అనుకుంటున్నారు. నేను ఇచ్చి ఉంటే నిజమే అయి ఉండేదేమో. అలా ఇవ్వనందుకే, మంత్రివర్గం వుంటుందా, వుండదా అని దానికంటే, రాస్తున్న ఎన్నికల మ్యానిఫెస్టో పార్టీపై ప్రస్తుత పరిణామాల ప్రభావం ఎట్లా వుంటున్నది నాకు ఎక్కువ ముఖ్యం.

శ్రీ రాజగోపాలన్ ఈ రాత్రి చీలిపోయిన కాంగ్రెస్‌వారి నాయకుడు కె. ఎం. జార్జిని కలుసుకొని చర్చించారు. వివరాలేమీ తెలియలేదుగానీ, మంత్రివర్గాన్ని సమర్థించరాదనే తమ నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను శ్రీ జార్జి వివరించినట్లు తెలిసింది.

శ్రీ రాజగోపాలన్ అంతకుముందు గవర్నరు వి. వి. గిరినీ, ముఖ్యమంత్రి శంకరునీ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. సి. అబ్రహాంనీ కలుసుకొన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం రేపు సాయంత్రం ఇక్కడ జరుగనున్నది.

శ్రీ కె. ఎం. జార్జి మధ్యాహ్నం పత్రికలవారితో గొప్పి జరుపుతూ, మంత్రివర్గాన్ని బలపరచరాదనే తమ నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ వాయకత్వంమీదా, ముఖ్యమంత్రిమీదా మా విరోధులను అధిష్ఠానవర్గానికి అనేకసార్లు తెలుపుకొన్నాము. కాని ఏమీ జరుగలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కూ, ప్రజాస్వామిక శక్తులకూ వదిలిమైన పరిస్థితి కల్పించేందుకు ఇదే మార్గమని మాకు నమ్మకం కలిగినందువల్ల ఈ నిర్ణయానికి వచ్చాము.

ఇక్కడ కాంగ్రెసును కాపాడడానికి మరొకరి పాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమని అధిష్ఠానవర్గం భావిస్తే, మేము దానిని బలపరుస్తాము. నిజానికి మేమే నిజమైన కాంగ్రెస్ వాళ్ళము. అధిష్ఠానవర్గం అదే శాసనమని అనుకుంటాము. ప్రస్తుత మంత్రివర్గాన్ని సమర్థించరాదని నిర్ణయించటం అధిష్ఠానవర్గాన్ని ధిక్కరించటమని నేను అనుకోవడం లేదు.

శ్రీ చాకో చనిపోయిన దరిమిలా సంస్థకోసమూ, ప్రభుత్వంలోనూ చాలా మార్పులు వచ్చాయి. వాటివల్ల వచ్చే సమస్యలలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు సన్నగిలిపోయాయి. అధిష్ఠానవర్గం మీ కోరికలను బట్టకొంటే ఏమి చేస్తారు. అని అడుగగా శ్రీ బార్జి ఇట్లా అన్నారు. అధిష్ఠానవర్గానికి మేము ఇచ్చిన గడువు ఎన్నడో తీరిపోయింది. ఇప్పుడు అటు నంటి ఎన్నికలే ఏ రోజులే మేము అంతా కొత్తగా అలోచిస్తాం.

(ప్రశ్న: రాష్ట్రంలో పరిస్థితి ప్రభావం ఏర్పడటం మీకు సమ్మతమా?

జవాబు: ఈ పరిస్థితిలో అదొక్కటే మార్గాంతరం కాదు. పరిస్కారమార్గాలు ఇంకా చాలా వున్నాయి. అధిష్ఠానవర్గం యదార్థ పరిస్థితిని గ్రహించి, సముచితమైన నిర్ణయం తీసుకొంటుందని ఆశిస్తున్నాను.

బెంగళూరు, సెప్టెంబరు 3: బెంగళూరు పాలకవర్గ సభ్యులకు ఇక్కడి 20 మైళ్ళలోని అనేకల్ నియోజకవర్గ పార్లమెంటు సభ్యుల కేంద్రానికి ఆలూరు మంత్రి శ్రీ సి. బ్రహ్మయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, పశుసంపదను అభివృద్ధి చేసుకోడము అవసరమనియన్నారు.

విశాఖ ఎరువుల కర్మాగారం

నవంబరు 10 న ప్రధానిచే శంకుస్థాపన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 3: విశాఖపట్టణంలో ఏర్పాటు కానున్న కొరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నవంబరు 10 వ తేదీన శంకుస్థాపనజరుపవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడచెప్పారు.

నవంబరు 7 వ తేదీనుంచి 9 వ తేదీ వరకూ అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశం గుంటూరులో జరుగుతుందని ముఖ్యమంత్రి ధృవపరచారు. ఇందుకు అనువైన ఏర్పాట్లన్నీ జరుగుతున్నాయని కూడా ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకించి గుంటూరు ప్రజలు ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరన్న నమ్మకం తనకు కలదని ముఖ్యమంత్రి అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు

కాంగ్రెసు పార్టీలో ఒక వర్గం వైఖరి

ఏలూరు, సెప్టెంబరు 3:—పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు కాంగ్రెసు పార్టీ సభ్యుల సంఖ్య 32: ఆగస్టు 27 న అధ్యక్షపదవికి అభ్యర్థి నిర్ణయానికి గాను ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధి మంత్రి శ్రీ బలరామరెడ్డిగారి సమక్షాన జరిగిన సమావేశానికి 29 మంది సభ్యులు హాజరైనారు.

వారిలో శ్రీ మూరిరాజాగారి నాయకత్వాన వున్న 17 మంది సభ్యులు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రికీ, రాష్ట్ర అగ్రనాయకులకు విజ్ఞప్తిని సమర్పిస్తూ, గత 27 వ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశానికి తాము కూడా హాజరైనామని, అధ్యక్షపదవికి శ్రీ వి. కనకదుర్గ వెంకటసత్యనారాయణ రాజుగారిని బలపరుస్తున్నామని శ్రీ బలరామరెడ్డిగారికి స్పష్టం చేశామని వివరించారు. (స్వ. వి.)

కొత్త పరిశ్రమల స్థాపనకు ఇతర రాష్ట్రాలవారి ఆసక్తి

డిటోనేటర్ల ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 4: అవసరమైన సడుపాయాలను కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనచేసిన ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్తపరిశ్రమల స్థాపనకు ఇతరరాష్ట్రాలకు చెందిన వారనేకులు ముందుకు వస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రము ఇక్కడ పెల్లడిచేశారు. కొలదికాలంలో రాష్ట్ర రాజధాని చుట్టూ ఉన్న ప్రాంతం ప్రథమ శ్రేణి పారిశ్రామిక నగరంగా తయారు కాగలదని, కొత్తవైన భారీపరిశ్రమల పరిసరాలలో కొత్త వాడలు తలెత్తగలవని ఆయన గట్టిగా విశ్వసిస్తున్నారు.

హైదరాబాదు శివారున కుక్కుటపల్లిలో ఇండియన్ డిటోనేటర్స్ లిమిటెడ్ వారి డిటోనేటింగ్ ఫ్యూజ్ ప్రాజెక్టుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ ఫ్యాక్టరీ స్థాపనకు హైదరాబాదును ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి కంపెనీ అధినేత శ్రీ సి. సి. దేశాయ్‌కు, ఇతర అధికారులకు కృతజ్ఞత తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయానికి ఆయన హామీ యిచ్చారు. సింగరేణి బొగ్గుగనుల విస్తరణ, కొత్తగనుల త్రవ్వకంతో డిటోనేటర్లు, ఇతర ప్రేలుడు సాధనాలు అవసరం పెరిగిందని ఈ కంపెనీ అవసరాలను తీర్చగలదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి తెల్పారు.

నూల్‌వర్—కుక్కుటపల్లి ప్రాంతంలో పరిశ్రమల సంఖ్యలో త్వరితగతిని వృద్ధి అవుతున్న పరిశ్రమలను పూర్తి ప్రస్తావించి ఆయన ఆ ప్రాంతం అభివృద్ధికి తీర్చదానికి అత్యవసరమైన రూ. 4,000 బస్తాలో ఒక వాడను స్థాపించటానికి ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వనున్నదని చెప్పారు. ఈ పరిశ్రమ కొద్దిపాటి వత్తాలతో రూపం దాల్చగలదని ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారు.

భారతప్రభుత్వంలో సాంకేతికాభివృద్ధి, పరిపాలనాశాఖ అధినేతగా ఉన్న శ్రీ టి. స్వామినాథన్ మాట్లాడుతూ కేంద్రం ఇబువంటి కంపెనీలకు సహాయపడగోరుతున్నదని చెప్పారు.

ప్రారంభంలో శ్రీ సి. సి. దేశాయ్ ముఖ్యమంత్రిని, అతిథులను ఆహ్వానించారు. ఈ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి ప్రారంభించినప్పుడు 6 కోట్ల 40 లక్షల డిటోనేటర్లను, 2 కోట్ల అడుగుల డిటోనేటింగ్ ఫ్యూజ్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రు 100 లక్షలవరకు విదేశీద్రవ్యం ఆదాయం అవుతుంది. ఉత్పత్తిశక్తిని రెట్టింపు చేయగోరుతున్నారు.

కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. వరదరాజన్ వందన సమర్పణ కానించారు.

టీకాలవల్ల బాలుని మృతి

కాకినాడలో సంఘటన

కాకినాడ, సెప్టెం 3: మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులో గత నెల 12 వ తేదీన ఆరేండ్ల వయస్సుగల బాలుడు(బ్రహ్మాణ్యం (తండ్రి శ్రీ ఉప్పులూరి వెంకటమురళీధర్ మోహన్)కు టీకాలు వేశారు. ఎడ్డన్నా పేపు నందుకు కుర్రవాడు ఏడుస్తూ ఇంటికి వచ్చాడట. తర్వాత వారం పదిరోజులకు జ్వరంవచ్చి టైఫస్ (ధనుర్వాతం) రాగా గత 28 వ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సచేసినా, ప్రయోజనం లేకపోయింది. నిన్నటి రోజున బాలుడు మరణించాడు. ఇంటికుముందు ఎలాంటి కేసులు లేకుండా మూడు పసుదిండంగట్టు తెలుస్తున్నది. (స్వ. వి.)

రాబర్ట్ కెనెడీ రాజీనామా

వాషింగ్టన్, సెప్టెంబర్ 4: అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెనెడీ నేడు తన పదవికి రాజీనామా ఇచ్చి అధ్యక్షుడు జాన్సన్‌కు అందజేశారు.

ఈ నెల 1-వ తేదీన విజ్ఞానభవన్ (న్యూఢిల్లీ)లో జరిగిన నేషనల్ షిప్పింగ్‌బోర్డు సమావేశంలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఉపన్యసిస్తున్నప్పటి చిత్రం. శ్రీ రామస్వామిమొదలియార్‌ను చిత్రంలో చూడవచ్చు.

చైనా మంగోలియా సేనలమధ్య పోరాటం

తూర్పు ఐరోపావర్గాల వెలడి: ఆదేశాన్ని కబళించటానికి మావో ఎత్తు: ప్రావ్దా వెల్లడి

బర్లిన్, సెప్టెంబరు 3

కమ్యూనిస్టు చైనీయులకు, మంగోలియన్ పీపుల్స్ రిపబ్లిక్ సైనికబలాలకు మధ్య యిటీవల చిన్న చిన్న సరిహద్దు పోరాటాలు చేలరేగినట్లు తూర్పు ఐరోపా దౌత్యవర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి.

ఇదిలాఉండగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక 'ప్రావదా' అయిదువేల పదజాలంతో నిన్న సంపాదకీయం వ్రాస్తూ శ్రీ కృశ్చేవ్, 1954 లో చైనాను దర్శించినప్పుడు, అప్పట్లో చైనా అధ్యక్షుడుగా ఉన్న మావ్‌సేటుంగ్ మంగోలియన్ పీపుల్స్ రిపబ్లిక్‌ను చైనాలో ఒక రాష్ట్రంగా చేయటానికి సోవియట్ నాయకుని సహాయాన్ని కోరిఉన్నట్లు బయటపెట్టింది.

అయితే శ్రీ కృశ్చేవ్, ఈ అభ్యర్థనను గట్టిగా త్రిప్పికొట్టి, మంగోలియన్ ప్రజల భవిష్యత్తు, పెకింగ్‌లోనో లేక మాస్కోలోనో కాక, మంగోలియా రాజధాని నగరమైన ఉలాన్ బాటర్‌లో నిర్ణయించ బడుతుందని ఖండితంగా చెప్పివేసినట్లు 'ప్రావదా' పేర్కొన్నది.

తూర్పు ఐరోపా త్యవర్గాల వారు తెలుపుతున్న దానిని బట్టి, మంగోలియాక వర్తారీ అయిన శరణార్థులను వెన్నాడుతూ, తూర్పు వేదిస్తూ స్టాలోయ్ పర్వతశ్రేణి వెనుసరించి చైనా సరిహద్దు గుర్తించ బడ్డది. పశ్చిమాన కిర్గిజియా, తాజికిస్తాన్, కజక్‌స్థాన్ (బాల్కాష్ సరస్సు ఎరుకు) గూడా చైనాలో చేర్చబడ్డవి. సఖాలిన్ గూడా చైనా భూభాగంగా చూపబడ్డది.

ఏవైనా ఈ చరిత్ర పుస్తకాన్ని విస్మరించ వలసి ఉన్నట్లయితే ఈ ప్రాంతాలు దేశాలు అన్నీ చైనా ప్రభుత్వ భూభాగాలనీ, ఆ దేశం నుంచి దరిసులా తీసుకొన బడ్డాయనీ భావించవలసి ఉంటుంది." అని ప్రావదా పేర్కొన్నది.

భారత సరిహద్దుపై చైనా చేసిన దాడిని మనస్సులో పెట్టుకొని, ప్రావదా ఇట్లా వ్రాసింది:

"సోవియట్ యూనియన్, చైనాకు పొరుగున ఉన్న ఇంకా అనేక దేశాల తాలూకు సెక్కు ప్రాంతాలు చైనా భూభాగాలుగా చూపుతున్న న్యాయులు— దేశ పటాలు— చైనాలో ప్రకటన అవుతూనే ఉన్నాయి."

'లక్షలాది చదరపు కిలోమీటర్ల సోవియట్ భూభాగం 'పక్కుకను బట్టి' చైనాకు చెందుతుందని చైనా నాయకులు ఇటీవల పదే పదే ప్రస్తావించ సాగారు." అని సోవియట్ వార్తా పత్రిక 'ప్రావదా' తెలియజేసింది.

చైనా సరిహద్దు రక్షక దళాలు, మంగోలియన్ భూభాగంలోకి ప్రవేశించినప్పుడు మంగోలియన్ సైన్యాలకు కమ్యూనిస్టు చైనా సరిహద్దు దళాలను మధ్య క్లాల్పులు జరిగాయని తెలియ వచ్చింది.

పురుషులు, స్త్రీలు, పిల్లలతో సహా మంగోలియాకు వస్తున్న చైనా శరణార్థుల సంఖ్య నానాటికీ పెరిగి పోతున్నదని గూడా ఈ వర్గాల వారు తెలిపారు.

ప్రావదా హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 3: చారిత్రకంగా స్థిరపడిన చైనా— సోవియట్ సరిహద్దు విషయాన్ని తిరిగి త్రవ్వటం ప్రమాదకరమైనదైన పరిణామాలకు దారి తీయగలదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక 'ప్రావదా' హెచ్చరించింది.

చైనీయుల విస్తరణ లక్ష్యాన్ని పరరాజ్య కాంక్షలను తీవ్రంగా ఖండిస్తూ అత్యంత ప్రమాదకరమైన ఈ రాజకీయ వైఖరి అత్మవినాశనానికేనని, నిన్న అయిదువేల పదాలతో వ్రాసిన సంపాదకీయంలో సోవియట్ పార్టీ పత్రిక ప్రావదా స్పష్టం చేసింది.

చైనా నాయకుల పరరాజ్యాలిప్సా సిద్ధాంతానికి హిట్లర్ దురాశలకు పట్టిన గతి తప్పదని 'ప్రావదా' నొక్కి చెప్పింది.

తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొన గోరే సోవియట్ యూనియన్‌లోని ప్రజలు, తమ హక్కుపై ఇతరుల ప్రమేయాన్ని సహించరని గూడా సోవియట్ పత్రిక విదితం చేసింది.

ఇతర దేశాల భూభాగాలను హక్కుభుక్తం చేసుకోవాలనే చైనా నాయకుల దురాశను గురించి ప్రావదా చేసిన ప్రస్తావని చైనా— భారత సరిహద్దు వివాదాన్ని దృష్టిలో పెట్టుకొని చేసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. తన సంపాదకీయంలో ఈ విషయాన్ని సూటిగా ఉదహరించ నప్పటికీ, ప్రావదా సంపాదకీయం ధోరణి చూస్తే, పొరుగుబలం ద్వారా, భారత భూభాగంలో సహా పరభూభాగాల ఆక్రమణకు చైనా కొనసాగిస్తున్న యత్నాలను పరోక్షంగా ఖండిస్తున్నట్లున్నదని వీరన్నారు.

చైనా నాయకులు, సోవియట్ యూనియన్‌పై ప్రవర్తన్న యుద్ధాన్ని ప్రకటించి సోవియట్ వ్యతిరేక వైఖరి కొనసాగిస్తున్న పాశ్చాత్య సామ్రాజ్యవాదుల బృందంలో చేరి పోయారని గూడా ఈ పత్రిక విమర్శించింది.

జపాన్ సోషలిస్టు ప్రతినిధి వర్గం ఒకటి బీజింగ్ పెకింగ్ ట్యాంచియన్‌పుడు మావ్‌సేటుంగ్, చైనా విస్తరణ లక్ష్యాలను బేటత్నం చేసినందుకు 'ప్రావదా' కృతజ్ఞత వ్యక్తం చేసింది.

ఒక బాహాటమైన విస్తరణ కార్యక్రమాన్ని తాము ఎదుర్కొంటున్నామని, దీని పరిణామాలు చాలా దూరం పోగలవనీ గూడా సోవియట్ పత్రిక తెలిపింది.

సరిహద్దు విషయంలో చైనా నాయకుల 'పిల్లి మసస్తత్వాన్ని ప్రస్తావించి' ఈవాళ్ళం ఇవాళ్టి దీనిస్థితిలోనే వున్నారు. 1954లో చైనా పీపుల్స్ రిపబ్లిక్‌లో ఆధునిక పరిణామం గురించి ఒక పెద్ద పుస్తకం అచ్చయింది. అందులోనే ఒక దేశంలో వ్యాపు— దక్షిణాన బర్మా, వియత్నామ్, కొరియా, తాయ్‌లాండ్, లావోస్, నేపాల్, భూటాన్, సిక్కిమ్‌లను, చైనా ప్రాంతాలుగా చూపింది. ఉత్తరాన, సోవియట్ యూనియన్ నుంచి శాస్త్రీయ పద్ధతిలో ఆక్రమించుకొన్న ప్రాంతాలు కూడా చైనా ప్రాంతాలుగా చూపింది.

కేరళ సభాపతిపై అవిశ్వాస తీర్మానం

తిరువేంద్రం, సెప్టెం 3: శ్రీ చాక్ మృతివల్ల శాసనసభలో సరిగ్గా శిద్ధాంజలి ఘటింపబడిన కారణాన్ని పురస్కరించుకొని ముస్లీంలీగువర్గం నాయకుడు శ్రీ ఎం. సి. ఎం. అహ్మద్ కురిక్కల్ సభాపతిపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

కేరళ కాంగ్రెస్‌వారిలో సఖ్యతాసాధనయత్నం

కె. ఎం. జార్జి ప్రభృతులతో పాటిల్ చర్చలు

తిరువేంద్రం, సెప్టెంబరు 4: కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సభ్యుడు ఎన్. కె. పాటిల్ నేటి మధ్యాహ్నం చీలిపోయిన కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ ల నాయకుడు కె. ఎం. జార్జితో చర్చలు జరిపారు. రాజభవన్‌లో జరిగిన వీరి సమావేశానికి శ్రీ జార్జి సహచరులు నలుగురు సైతం హాజరైనారు. చర్చల ధోరణి గురించి ఇంకా ఏమీ తెలియలేదు.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నమ్మిన శ్రీ పాటిల్ నేటి ఉదయమే ఇక్కడికి వచ్చారు. మొదట ముఖ్యమంత్రి ఆర్. శంకర్, పరిశ్రమలమంత్రి దామోదరమీనన్, కాంగ్రెస్ ప్రదేశ్ కార్యదర్శి రాజగోపాలన్‌లతో చర్చలు జరిపారు. గవర్నరు వి. వి. గిరిని కూడా కలుసుకొన్నారు.

శ్రీ పాటిల్ విమానాశ్రయంలో దిగటంతోటే పత్రికలవారితో మాట్లాడుతూ, కోరిన వారందరికీ సహాయం చేస్తామన్నారు.

శ్రీ పాటిల్ బొంబాయిలో వుండగా ప్రధానమంత్రి ఢిల్లీనుంచి పోనుచేసి, కేరళ పరిస్థితిని ఎదుర్కొన్న క్లిష్టపరిస్థితిని తెలిసి, వెంటనే వెళ్ళి సర్దుబాటు చేయ ప్రయత్నించవలసిందిగా కోరారట. దాంపైన శ్రీ పాటిల్ హుటాహుటి ఇక్కడికి వచ్చారు.

ఢిల్లీలో ప్రధానమంత్రి, జెకోబు వ్యవహారాల మంత్రి కేరళలో పరిణామాలను శ్రద్ధగా గమనిస్తున్నట్లు తెలిసింది. శ్రీ పాటిల్, శ్రీ రాజగోపాలన్ చేస్తున్న ప్రయత్నాల ఫలితం ఎట్లా వుంటుందో చూసినమీదట కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో తన వైఖరిని నిర్ణయించుకొనుందని కూడా తెలిసింది.

రాష్ట్రపతి పరిపాలన

ప్రస్తుత మంత్రివర్గానికి శాసనసభలో మెజారిటీ లేకుండాపోయి దురా, సోమవారం ప్రతికూల వ్యక్తులు అధ్యక్షతిమ్మరిం సెప్టెంబరు పర్యవసానంగా కేరళలో రాష్ట్రపతి పరిపాలన నిర్వహణటం అవిశ్వాసమని భావించబడుతున్నది.

ఢిల్లీ పరద పరిస్థితి: తీవ్రంగా మారిన వైనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:—ఉత్తర ఢిల్లీలో ఆలీపూర్ బ్లాకు సమీపంలో ఉన్న 8 వ నెంబరు మురుగునీటి మళ్ళింపు కాల్వలో 200 అడుగుల గండి నిర్మాణమందున రాధానిలో వరద పరిస్థితి మరింత తీవ్రమైంది

ధంసా కట్టలో గండిపడిన ఫలితంగా వర్షాలు ఢిల్లీలోని నజఫాగర్ బ్లాకు, మరోడజను కాలనీలు జలమయమై ఉన్నాయి. ఈ గండ్లను పూడ్చటానికి సైన్యంలో 5000 పై చిలుకు జవాన్లు రేయింబవళ్ళు పని చేస్తున్నారు.

సరిహద్దులోని రెండు పంజాబు గ్రామవాసులు ఈ మురుగునీటికాల్వలో 40 అడుగుల భాగాన్ని కోసివేయగా ఈ గండి ఏర్పడింది ఢిల్లీ—పంజాబు సరిహద్దు సమీపంలోని గ్రాండు ట్రంకురోడ్డు మూడు మైళ్ళదూరంవరకు జలమయమైంది. బళ్ళు రాపోకలకు అవరోధం ఏర్పడింది.

రాజస్థాన్‌లో వరదలవల్ల అపారనష్టం

జయపూర్, సెప్టెంబరు 4: వాయవ్య రాజస్థాన్‌లో ఘగ్గర్ నదికి వచ్చిన వరదల మూలంగా దాదాపు 2 లక్ష ఎకరాలలో సంట నష్టమైపోయిట్లు అధికారులు చెబుతున్నారు. వంద గ్రామాలు పూర్తిగానో, కొంతలగానో దెబ్బతిన్నాయి.

పంజాబులో వరదలవల్ల 460 గ్రామాలకు దెబ్బ

ఫిరోజ్‌పూర్, సెప్టెంబరు 4: పంజాబులో వరదలమూలంగా ఫిరోజ్‌పూర్ జిల్లాలో 460 గ్రామాలు దెబ్బతిన్నట్లు నేడు అధికారికంగా ప్రకటించబడింది. 3 వేల ఇళ్ళు కూలిపోయాయి. 118 మేల ఎకరాలలో సంటలు దెబ్బతిన్నాయి.

శాసన సభ కాంగ్రెస్‌సభ్యులందు ఎలిపోయినవారు ఇప్పుడు పరిస్థితి ఆశేశాన్ని బట్టి రాష్ట్రపతి పరిపాలనకు ప్రయత్నం ఉండనికూడా అనుకొంటున్నారు.

బర్మా, భారత్ లమధ్య అపోహల తొలగింపు

స్వరణ్‌సింగ్ చర్చల ఫలితం: భారతీయ శరణార్థుల సమస్యపైకూడా చర్చలు

రంగూన్ సెప్టెంబరు 3:

భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ బర్మా విదేశాంగమంత్రి యుథిహాన్‌తో నేడు రెండుగంటలసేపు ఎట్టి దాపరికం లేకుండా జరిపిన చర్చలు భారత్ బర్మా సంబంధాలలో అతి ముఖ్యఘట్టంగా పేర్కొనవచ్చు, ప్రస్తుతపు బర్మా ప్రభుత్వం ఇట్లు, దేశీయపద్ధతులలో సామ్యవాద వ్యవస్థ స్థాపించడంపై ప్రభుత్వం తలపెట్టిన పథకాలపట్ల భారత్ వైఖరిగురించి సందేహాలు అనుమానాలు తొలగిపోవడానికి చర్చలు ఎంతైనా ఉపకరించినవి.

సాధారణంగా ఇట్టి రాజకీయ ఆవారం వివాదాంశాలపై స్పష్టంగా మాట్లాడకపోవడం అర్థాంగీకారమనడం. కాని నేటి చర్చలలో బర్మా విదేశాంగమంత్రి వివిధ సమస్యలపైన, భారత్‌కు ఆసక్తికల కొన్ని అంతర్జాతీయసమస్యలపైన దాపరికంలేకుండా మాట్లాడడం శ్రీ స్వరణ్‌సింగ్‌కు ఆశ్చర్యం కలిగించింది. భారతమంత్రికూడా అంతటి సహృదయత చూపినారు. ప్రపంచ ప్రాధాన్యంకల అనేక సమస్యలపై ఉభయపక్షాలలో ఏకాభిప్రాయం కానవచ్చింది.

భారత్ — బర్మా సంబంధాలు, ఆగ్నేయ ఆసియాలో పరిస్థితి, అందలి రాజ్యాలలో భారత్, బర్మాలకుకల సంబంధాలు, కైలోలో జరుగగల తటస్థరాజ్యాలమహాసభ మొదలైన విషయాలలో చేట చర్చలలో ప్రస్తావనకు వచ్చినవి.

వివిధసమస్యలపై బర్మా, భారత్‌లకు ఒకరిపై ఒకరికుకల సందేహసహనాలు ఈ చర్చలవల్ల తొలగిపోయినవి. తత్ఫలితంగా ఉభయపక్షాలు మరింత సన్నిహితమైనవి. ఇతరమంత్రులతో చర్చల పర్యవసానంపై కూడా స్వరణ్‌సింగ్‌కు ఇదే అభిప్రాయం కలిగింది.

శాంతియుత సహజీవనంద్వారా, వివిధవిధ సమస్యల్లో ప్రపంచశాంతికి పాటుపడటంలో భాగంగా బర్మా వాయకులు భారత్ సందర్శించవలసిన ఆవశ్యకతను శ్రీ స్వరణ్‌సింగ్ చర్చల సందర్భంలో వివరించారు. కైలో సమావేశంలో బర్మా సంపూర్ణ సభ్యురాలుగా పాల్గొనదగునని సూచించారు.

భారత్, బర్మాలమధ్య వాణిజ్యం వృద్ధి పరచడంగురించి, ఆర్థికరంగంలో సహకార వృద్ధిగురించి, పరిశోధన రక్షణ పనులు తీర్చుకొనడం గురించి బ్రిగేడియర్, టిపీ భల్లా— ప్లానింగ్‌లో శ్రీ స్వరణ్ సింగ్ చర్చించారు. అవి కార్యరూపం ధరించడానికి వీలుగా దౌత్య ప్రతినిధులు సమాలోచనలు కొనసాగిస్తారు.

కామన్‌వెల్త్‌శాఖ కార్యదర్శి శ్రీ ఝా, రాయబారి కటారి బర్మా ప్రభుత్వ శాశ్వత కార్యదర్శి శ్రీ సాటిన్‌తోను, విదేశాంగశాఖ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ ఓన్‌ఖాన్‌తోను బర్మా భారతీయుల సమస్యగురించి చర్చించారు. శ్రీ స్వరణ్‌సింగ్, బర్మా విదేశాంగమంత్రితో ఇంతకుముందు ఈ విషయాన్ని చర్చించారు. బర్మా జాతీయరక్షణ విధానం భారతీయులపై ఎట్టిప్రభావం కలుగజేసిందో, సాధ్యంగా నరిశీలించి ఉభయ ప్రభుత్వాల అధికారులు పరిశీలనకు పదలడానికి నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది.

బర్మానుంచి పంపివేయబడిన భారతీయులకు యివ్వదగు నష్ట పరిహారం. వారి ఆస్తులను తరలించడంవంటి విషయాలను సామభావితో పరిశీలించ వలసిందని శ్రీ ఝా, శ్రీ కటారి కోరారు. బర్మా కాంతిశీకులు గౌరవంగా బ్రతికేటట్లు చూడాలన్నారు.

మధ్యాన్నం ఉభయదేశాల అధికారులమధ్య ప్రారంభమైన చర్చలలో పెక్కు అంశాలలో ఏకాభిప్రాయం కానవచ్చిందని భారత ప్రతినిధి వర్గానికి చెందిన ఒక రన్నారు,

7 గురు ఆంధ్ర ఉపాధ్యాయులు

జాతీయ బహుమతి ప్రదానానికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: ప్రతిభావంతంగా సేవచేసినందుకు ఈ ఏడాది జాతీయ బహుమతులకు ఎన్నుకున్న 91 మంది ఉపాధ్యాయుల పేర్లను-47 మంది ప్రాథమికోపాధ్యాయులు, 44 మంది సెకండరీ ఉపాధ్యాయులు-నేడు భారత ప్రభుత్వం ప్రకటించింది. వారిలో ఏడుగురు ఆంధ్రప్రదేశ్‌లోని వారు. బహుమతిని పొందిన ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి న్యూఢిల్లీలో జరిగే విశేష కార్యక్రమంలో ఒక యోగ్యతాపత్రం రు 500 ల నగదు యివ్వబడతాయి.

ఈ పథకం 1958-59 లో ప్రవేశపెట్టబడింది. అప్పటినుండి 1963-64 వరకు 429 మంది ఉపాధ్యాయులు 229 మంది ప్రాథమికోపాధ్యాయులు, 200 మంది సెకండరీ ఉపాధ్యాయులు జాతీయ బహుమతు అను అందుకున్నారు.

ఈ బహుమతులకు ఎన్నుకోబడిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులు:—ప్రాథమికోపాధ్యాయులు—శ్రీ జ. సూర్యనారాయణరాజు, విజయనగరం, శ్రీ వై. కె, ఎస్. రావు, ఏరూరు కర్నూలుజిల్లా, శ్రీ వేమూరి వెంకటరామయ్య, పాలకోడూర

ఆక్రమిత కాశ్మీర్‌లో పాక్ సైన్యాల సమీకృతి

అనేకగ్రామాలు ఖాళీ : కందకాలుస్థావరాలునిర్మాణం

జమ్మూ, సెప్టెంబర్ 2 : పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్‌లో, చాంబ్ ప్రాంతానికి అభిముఖంగా ఉన్న ఫీలే, పైలాన్, జైలాంటి పెక్కుగ్రామాలు ఖాళీచేయబడుతున్నట్లు, ఆ గ్రామీణులు, ఆక్రమిత కాశ్మీర్‌లోని మీర్పూర్ పట్నందిశగా నిన్న కదిలిపోతున్నట్లు వేడిక్కడ అందిన అధికారపూర్వకమైన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

అదేసమయంలో పాకిస్తాన్ సైన్యాలు, నౌషీరాప్రాంతంలో శ్రీనగర్‌కు ఉత్తరంగా కందకాలు సైనికస్థావరాలు నిర్మిస్తున్నట్లు గూడా యీ వార్తలు తెలిపాయి.

పాకిస్తాన్ సైన్యాలు తమ స్థావరాలను బలిష్ఠంచేసుకోవటంలో రజాకార్లు గూడా తోడ్పడుతున్నట్లు కనిపిస్తున్నది.

ఈ ప్రాంతానికి పాకిస్తాన్ కొన్ని ఆదనపు సేనలను పంపినట్లుగూడా వార్తలు వచ్చాయి.

ఒకచెంప యుద్ధవిరమణపొద్దు అవతల నుంచి నిర్విరామంగా భారీఎత్తున కాల్పులు జరుగుతున్నప్పటికీ, పొద్దుకు యివతల భారత భూభాగంలో పరిస్థితి మామూలుగా ఉంటున్నందువల్ల, ఏదోవిధంగా భయాందోళనలను కల్పించాలనే ఉద్దేశ్యంతో పాకిస్తాన్ యీ కొత్త ఎత్తు ప్రారంభించి ఉంటుందని పరిశీలకులు తెలియజేశారు.

ఈ తాజా పరిణామాన్ని గురించి సమితి పర్యవేక్షకులకు తెలియపరచటం జరిగింది.

మేఘాలయ ప్రాంతంలో గూడా కొన్ని కొత్త స్థావరాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిసింది.

సైగాన్ (దక్షిణ వియత్నాం)లో ఇటీవల ఒక కాథలిక్ పాఠశాలమీద బాంబులు దాడి జరిపారు. అప్పుడు జరిగిన పోరాటంలో మరణిస్తున్న ఒక బాంబుణ్ణి, అతడిపక్షంవారు తీసుకు వెళ్ళకుండా కాథలిక్ ప్రదర్శకులు వారిని నవాలుచేస్తున్న దృశ్యం.

కలీ నిరోధపు చట్టానికి సవరణలు

కేంద్రానికి పశ్చిమ బెంగాల్ విజ్ఞాపన

కలకత్తా, సెప్టెంబర్ 3 : రాష్ట్రంలో కల్తీ నిరోధాన్ని పట్టుదిట్టంగా అమలు జరిపే నిమిత్తం ఆ చట్టంక్రింద ఎక్కువ అధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి వుండేట్లు మూడవసారిందని, అవిధంగా చట్టంలో సవరణలు అవసరమని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞాపనను అందజేసింది.

ఈ విషయాన్ని విన్న బెంగాల్ ఆరోగ్య మంత్రి శ్రీమతి పూరబి ముఖర్జీ తెలియజేశారు.

ప్రస్తుతం వున్న చట్టంద్వారా దోషులను పట్టుకోవడం కష్టంగా వున్నదని, పోలీసులకు ఇందునిమిత్తం ఇంకా ఎక్కువ అధికారాలు వుండాలని ఆమె అన్నారు.

10 వ తేదీ వరకు శాసనసభ వాయిదా

భువనేశ్వర్, సెప్టెం 3: గత సాయంత్రం అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులు ఆల్లరి చేసిన దృష్ట్యా, యీ నెల 10 వ తేదీవరకు ఒరిస్సా శాసనసభను ఉపసభాపతి శ్రీ లోక్ నాథమిశ్రా వాయిదా వేశారు.

నేటి ఉదయం 10–30 గంటలకు శాసనసభ సమావేశముకాగానే ఉపసభాపతి సైనికయాన్ని ప్రకటించారు. "నిన్నటి సంఘటన దృష్ట్యా సభాకార్యక్రమాన్ని కొనసాగించటం అసాధ్యం" అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ తరువాత సభ వాయిదాపడింది.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికాకు చుక్కెదురు

సమితిలోని దౌత్యపరిశీలకుల భావన: సైగాన్‌లో మరొక తిరుగుబాటు భయం

సమితి కార్యస్థానం, సెప్టెంబరు 3: దక్షిణ వియత్నామ్‌లో ప్రభుత్వంఅనేది లేకుండా పోవచ్చునని, సైగాన్‌లో చాంగ్ సైక్ ప్రభుత్వం పతనమైనా నాటి పరిస్థితే తిరిగి ఇక్కడా పాతాళ్ళాత్యులకు ఎదురు కావచ్చునని సమితిలోని దౌత్య పరిశీలకులు పలుకుతూవుండటం ఈ వారం ఎక్కువ అయింది.

అమెరికా విమానాలు టాంకిన్ పింపుశాఖలో ఉత్తర వియత్నామ్ స్థావరాలపైన 'ప్రతీకార' చర్య తీసుకొన్నప్పుడు, దక్షిణ వియత్నామ్‌లో అమెరికా పరిస్థితి, ఆచర్యవల్ల, చాలా బలపడుతుందనే భావం వ్యాపించింది. కాని వెంటనే తిరగకముందే ఆ భావం అంతరించి, అక్కడ అమెరికాకు స్థానంలేకుండా పోయే సావకాశం కనిపించటం కొంచెం విచిత్రంగానే వుంది.

దైవియత్‌పార్టీకి అనుకూలమైన సేనాపతి అధీనానగల సేనలు రాజధానిమీదికి కదిలినవని, మరో తిరుగుబాటు జరుగనున్నదని వదంతులు సైగాన్‌లో వ్యాపించాయి. దానితో అధికారులు సేనను 'అప్రమత్త' స్థితిలో అట్టిపెట్టాయి.

ప్రధాని జనరల్ నూయెన్ ఖాన్ ఇంకా దలత్‌లోని 'విశ్రాంతి గృహం'లోనే వున్నారని అధికారులు అన్నారు.

తిరుగుబాటు వదంతులు ధృవపరచబడలేదు. కాని జనరల్‌ఖాన్ మంత్రివర్గం నుంచి దైవియత్ పార్టీ నాయకుడు నూయెన్‌తాన్ హోయన్ మొన్న రాజీనామా ఇచ్చినతర్వాత ఆ వదంతులు వ్యాపించాయి. దక్షిణవియత్నాం ప్రభుత్వం ఇప్పుడు దైవియత్‌సేనానుల అధీనంలోని పటాలాలను తిరుగుబాటుతేయలేని స్థితిలో పెట్టటానికి ప్రయత్నిస్తోంది.

కొద్దవాయకులు కోరినప్రకారం గత వారపు కొట్లాటల సందర్భంలో అరెస్టు చేసిన 500 మందిని విడుదలచేసింది.

జనరల్ ఖాన్ తిరిగి ప్రధానిత్వం వహించటానికి యత్నిస్తున్నాడని, ఆయనతో సహకరించటం కుదరదనీ, అందుకనే తాము రాజీనామా ఇచ్చారనీ డా. తోన్‌హోయన్ పత్రికల వారికి తెలియజేశారు.

దైవిహన్ జాతీయపార్టీ. దానికి డాక్టర్ హోయది నాయకుడు,

దేశంలో సంక్షోభానికి దైవియత్‌పార్టీయే కారణమని జనరల్ ఖాన్ దళాలకు నెల్లాటానికి ముందు నిందించారు. డా. హోయన్‌కు కుడి చేయివంటి హోదున్‌కై తన ప్రభుత్వాన్ని వడగొట్టటాని కుట్రచేసినట్లుకూడా ఆయన ఆరోపించారు.

డా. హోయన్. నిష్క్రమణవల్ల జనరల్ ఖాన్ తిరిగి ప్రధానికావటం సులభమవుతుందని అభిజ్ఞులు అనుకుంటున్నారు.

మద్రాసు చమురు శుద్ధి కర్మాగారం

విదేశీ సంస్థలతో తిరిగి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: మద్రాసు చమురు శుద్ధి కర్మాగారం (రెండున్నర మిలియన్ టన్నుల కెపాసిటీ) ఏర్పాటు గురించి బర్మా ఆయిల్‌కంపెనీ–షెల్ ఇంటర్నేషనల్–ఇరానియన్ ఆయిల్‌కంపెనీ–అమెరికన్ ఇంటర్నేషనల్ సంస్థల ప్రతినిధులు నేడు భారత ప్రభుత్వ పెట్రోలియం–రసాయనాలశాఖ పున్నత అధికారులతో సంప్రతింపులు సాగించారు.

ఇటీవల రోం, టెహరన్, వందర్శించి వచ్చిన చమురు–సహజవాయువు సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. నాయక్ ఇంతకుముందువు కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్‌ను కలుసుకుని తాము ఆ దేశాలలో చమురు కంపెనీలతో సాగించిన చర్చల సారాంశం వెల్లడించారు.

ఇప్పుడు "బర్మాషెల్" లేక ఇరానియన్ ఆయిల్‌కంపెనీ–"అమెరికన్ ఇంటర్నేషనల్", ఈ రెండింట్లో ఏదో ఒకదాని సహకారం గురించి నిర్ణయం చేయవలసివుంటుంది. ఈ రెండవసంస్థ రు–25 కోట్ల వధకన్ని మూలధనం.

క్రూడాయిల్ కొనుగోలు, శుద్ధిచేయడం, లయారయిన సరుకు పంపిణీ, పీటీల్లో ప్రభుత్వంతో సంయుక్తకృషికి బర్మాషెల్ సంసిద్ధత తెలిపింది.

'భారతరత్న'

కాకినాడ, సెప్టెంబరు 3 : 'భారతరత్న' అనే ఆంగ్లపక్ష పత్రిక ఇటీవల ఇక్కడ విడుదల చేయబడినది. ఈ సందర్భంగా టౌను హాలులో జరిగిన సభకు శ్రీ పి.నుబ్బారాయుడు అధ్యక్షత వహించారు. సంపాదకుడు శ్రీ ఎస్. ఎస్.క్రిష్ణాజీ పత్రిక లక్ష్యాలను వివరించారు

నికోసియాలో సిటర్కీవారి పేటలో పెద్దప్రదర్శన

సమితి, అమెరికాల వైఖరుల ఖండన

నికోసియా, సెప్టెంబరు 3: నికోసియాలోని టర్కిష్ విభాగంలో నివసిస్తున్న దాదాపు 8000 మంది గత రాత్రి సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌లకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

థాంట్‌ను, ఐక్యరాజ్యసమితిని నిందించే అట్టబోర్డులు ధరించిన గుంపులు అహాటర్క్ స్క్వేర్‌లో చేరినవి. సైప్రస్‌లోని టర్కీవారిని సైప్రస్ ప్రభుత్వం అర్థిక దిగ్బంధంలో వుంచడానికి శ్రీ థాంట్, ఐక్యరాజ్యసమితి అనుమతించినందుకు ప్రదర్శకులు నిరసన తెల్పారు.

"థాంట్–మకారియోస్ సహకారంవల్ల సమస్య పరిష్కారం కాదు" "మాకు ఆహారం కావాలి" "థాంట్, జాన్సన్ సిగ్గు, సిగ్గు" అనే నినాదాలు కూడా అట్టబోర్డులపై వ్రాయబడినవి.

ఒడిని పావలుకల స్త్రీలు కూడా అనేకమంది ప్రదర్శనలలో పాల్గొన్నారు. టర్కీ పతాకాలు చేత ధరించిన కొందరు "సైప్రసుకు టర్కీ సైన్యాలు కదలాలి" అనే నినాదాలు చేశారు.

గత డిశంబర్‌నుంచి ఇంత పెద్ద ప్రదర్శన టర్కీ వారిపేటలో జరుగలేదంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ సహాయ వృద్ధి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 3 .— సైప్రస్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి సేన పని చెయ్యడంవల్ల ఏర్పడిన ఆర్థికపు యిబ్బందులను వీలైనంతవరకు తగ్గించే సంకల్పంతో మరి నాలుగులక్షల డాలర్ల విరాళం యివ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వం గతరాత్రి హామీయిచ్చింది. ఈవరకు 20 లక్షల డాలర్లకు హామీ యిచ్చి వున్నది.

అమెరికా బ్రిటన్ మార్గం అనుసరించే సూచన కనబడడంలేదు. అమెరికనులు ఈవరకే 43 లక్షల డాలర్ల సహాయానికి హామీ యిచ్చివున్నారు.

లండన్ సిక్కు రైల్వే గార్డు విజయం

తలపాగా ధరించి పని చేయడానికి అనుమతి

లండన్, సెప్టెంబర్ 2: చిరునవ్వుతో ప్రయాణికులకు స్వాగతమిస్తూ పలకరించే అండర్‌గ్రౌండ్ రైల్వేగార్డు అమర్‌సింగ్ తన సిక్కుమత సంప్రదాయానుగుణమయిన తలపాగా ధరించి ఉద్యోగవిధులు నిర్వర్తించడల త్వరలో లండన్‌వాసులు చూస్తారు. ఇతని వయస్సు 28 ఏండ్లు.

ఇదివరలో ఇతను మామూలుగా ఉద్యోగరీత్యా ఇవ్వబడిన టోపీని ధరించేవాడు. కాని సిక్కుమతం తిరిగి పుచ్చుకున్నాక తన వల్లని తలపాగా ధరించాలని నిశ్చయించాడు. దానికి రవాణాశాఖ బ్యాడ్జి గుర్తిస్తుంటుంది. ఇందుకు అధికారులు నిరాకరించారు. అయినా తన పట్టు వదలలేదు. దానితో పస్పెండు అయాడు.

లోటిసిక్కులు అతనికి అండగా మూడు రోజుల ప్రార్థనలు ప్రారంభించారు. వేడు అతను అధికారులను కలుసుకున్నాడు. అనంతరం అతనా ప్రతినిధి ఒకరు సూట్లాడుతూ ప్రత్యేకపరిస్థితులలో అతనికి తలపాగా ధరించి విధులు నిర్వర్తించడానికి అనుమతినివ్వడమైనదని చెప్పారు.

మన చిత్రాలకు విదేశాలలో గిరాకి

కేంద్ర ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ హితవు

మద్రాసు, సెప్టెంబరు 3 : కేంద్ర సహకారశాఖ ఉపమంత్రి శ్రీ సి.ఆర్. పట్టాభిరామన్‌కు మొన్న 1వతేది సాయంత్రం దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి తమ కార్యాలయం ఆవరణలో విందుచేసింది. భారత దేశంలో తయారయ్యే చలన చిత్రాలకు దూర, మధ్య ప్రాచ్య దేశాలలో మంచి ఆదరణ ఉన్నదనీ, అక్కడ వాటిని ప్రదర్శించే ఏర్పాటు చేస్తే, విదేశీ ద్రవ్యార్జనకు అవకాశం ఉంటుందనీ,అందుకుకృషిచేయాలనీమంత్రినలహోచ్చారు

పద్దాద్యంలో సినీ నటీనటులకు ఉపయోగపడే సహాయ నిధిని నటీనటులు ఏర్పాటు చేసుకోవడం మంచిదనికూడా శ్రీ పట్టాభిరామన్ అన్నారు.

సి. బి. గుప్తాపై నేరారోపణ చేయాలి

ఉత్తరప్రదేశ్ ప్రతిపక్ష సభ్యుల కోర్కె

లక్నో, సెప్టెంబరు 2: ఉత్తరప్రదేశ్ విధానసభలోని కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టువర్గాలకుచెందిన ప్రతిపక్షసభ్యులు, ఒక ఇండిపెండెంటు సభ్యుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాపైన, ఆయన కాబినెట్‌లో పనిచేసిన నలుగురు మంత్రులపైన నేరారోపణ చేయవలసిందిగా కోరారు.

క్రిందటి సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామ్‌రతన్ గుప్తాపట్ల ఆదరాభిమానాలు చూపారని ఆరోపిస్తూ ప్రతిపక్షసభ్యులు పైవిధంగా కోరారు.

గత ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసరుగా పనిచేసిన శ్రీ సి. ఎమ్. నిగమ్‌ను, శ్రీ గుప్తా పెర్గ్గనట్లు ప్రకటించబడినమీదట జిల్లా మేజిస్ట్రేటునుంచి కమీషనర్‌గా ఉన్నత పదవికి వేసినట్లుగూడా వీరు ఆరోపించారు.

గోండా పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి ఎన్నిక అయినట్లు ప్రకటించబడిన శ్రీ రామ్‌రతన్ గుప్తా ఎన్నిక చెల్లదని ఎలక్షన్ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పును పురస్కరించుకొని ప్రతిపక్షసభ్యులు పైవిధంగా కోరారు.

దక్షిణ మలయాలో రెండు ఇండోనీసియా దళాల ఉనికి

కౌలాలంపూర్, సెప్టెంబరు3; 70మంది సైనికులుకల రెండు ఇండోనీసియా జట్లు దక్షిణ మలయాలోని జోహార్ రాష్ట్రం అడవులలోను, బాడవలలోను కేంద్రాలు ఏర్పాటు చేసుకొన్నట్లు తెలుస్తున్నది.

దాదాపు 40 మందికల ఒక జట్టు ఆగస్టు 17 వ తేదీన నైరృతి మలయాలోని పాంటియన్ బాడవలకు చేరినది. దాదాపు 30 మందికల ఇంకొక జట్టు నిన్న ఉదయం మత్స్య జోహార్‌లోని లాబిస్ ప్రాంతంలో పారమాట్‌లో దిగినది.

ఒక ఇండోనీసియన్ పారాట్రూపర్‌చంపివేయబడినారని, ముగ్గురిపైగా పట్టుబడినారని అధికారవర్గాలు తెల్పుతున్నవి.

పాంటియన్ తీరానికి వచ్చినవారు వంద మందికల దళానికి చెందినవారు. వారిలో 14 మంది నిహతులైనారు. 40 మంది మలేసియా సైనికులకు పట్టుబడినారు.

ఇంతవరకు జరిగిన పోరాటాలలో ఇద్దరు మలేసియన్ సైనికులు మృతిచెందారు. ఇద్దరు క్షతగాత్రులైనారు.

ఇండోనీసియా సాయుధదళ సభ్యులకు అన్నిరకాల సెంధనను అధ్యక్షుడు సుకర్నో రద్దుచేసినట్లు జకార్తానుంచి వార్తలందింది. ఆయన ఒకటి రెండు రోజులలో ముఖ్యప్రకటన చెయ్యబోతున్నట్లు ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో తెలియజేశారు.

మరి 30 మంది ఇండోనీసియా సైనికులు

కౌలాలంపూర్, సెప్టెంబర్2: దక్షిణ జొహోర్ మధ్య భాగంలో ముప్ఫయిమంది ఇండోనీసియన్ సైనికులు గత రాత్రి గాలిగుమ్మటాలతో దిగారనీ, వారిలో చాలామంది అప్పుడే 'లెక్కతేలా' రనీ మలేసియా ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

ఇండోనీసియా రవాణా విమానంనుంచి క్రిందికి దిగుటంతోటే పోలీసులు వారిని ముట్టడించి, ఒకరిని చంపి, ముగ్గురిని పట్టుకున్నారనీ, దరిమిలాను ఇండోనీసియా సేనలు వేళ్లినవని ఆయన తెల్పారు.

ఆ సైనికులు దిగిన లాబిస్ ప్రాంతంలో 24 గంటలు కర్ఫ్యూ ఆమలు జరుపబడింది. ఈప్రాంతం పూర్వం మలయా కమ్యూనిస్టులకు కాణాచి. ఇటీవల ఇండోనిసియన్ సైనికులు నౌకలలోవచ్చి దిగిన ప్రాంటియన్ ప్రాంతానికి 50 మైళ్ళ నూరంలో వుంది. పాంటియన్ ప్రాంతంలో మరికొందరు ఇండోనీసియన్లను పట్టుకొన్నట్లు కూడా నేడు ప్రకటించారు.

మలేసియా మంత్రివర్గం నేడు సమావేశమైనప్పుడు ఈ తాజాపరిణామాన్ని చర్చించింది. ప్రధాని తుంకు దరిమిలా పత్రికల వారితో మాట్లాడుతూ ఇండోనిసియన్ సైనికులు దిగినట్లు స్థానిక కాపలాదళంవారు తెలియజేశారన్నారు.

ఉపప్రధానీ, రక్షణమంత్రి అయిన తున్‌అబ్దుల్‌రజాక్ ఇది 'పచ్చిదురాక్రమణ చర్య' అనీ భద్రతామండలికి తెలియపరచబోతున్నామన్నారు.

మలేసియాకు చేయవలసిన సైనిక, పౌర సహాయం గురించి రేపు జరుగనున్న సమావేశంలో ఈ విషయంకూడా వస్తుందన్నారు.

రేపటి సమావేశంలో బ్రిటన్ ఖజానా మంత్రి రెజినాల్డ్ మాడ్లింగ్, ఆస్ట్రేలియా ఖజానాధికారి హారోల్డ్ హోల్ట్, న్యూజీలాండ్ ఆర్థికమంత్రి హారీ లేక్, మలేసియా ఆర్థికమంత్రి తాన్ న్యూసిన్ పాల్గొనవున్నారు.

జకర్తాలో అధ్యక్షుడు సుకర్నో సెలవులో వున్న సైనికోద్యోగులు, సిబ్బంది పౌరసిబ్బంది అంతా వెంటనే సెలవు రద్దు చేసుకొని రావాలని ఉత్తరువు చేశారు. దేశమంతటా ప్రభుత్వోద్యోగులంతా అత్యంత అప్రమత్తంగా, హుషారుగా ఉండాలనికూడా ఉత్తరువు చేశారు.

తాయ్‌లాండ్ జాగ్రత్త

తాయ్‌లాండ్ ఉపప్రధాని, అంతరంగిక వ్యవహారాలమంత్రి అయిన ప్రసిత్ చారు సత్వన్ గతరాత్రి ఆకస్మికంగా కౌలాలంపూర్ వచ్చి, తుంకూ అబ్దుల్ రహ్మాన్‌తోనూ ఇతర మంత్రులతోనూ ఇండోనీసియా మలేసియా తగాదాలో తాజా పరిణామాలగురించి చర్చించారు. ఇవ్వాళ తిరిగి స్వదేశం వెళ్ళిపోతూ ఇండోనీసియా సైనికులు దిగటమనేది తమ ప్రభుత్వానికి ఆందోళన కలిగించిందనీ, తమ సరిహద్దును కాపాడుకోవేందుకు చర్యలు తీసుకొన్నారనీ చెప్పారు.

సరిహద్దున చర్యల సందర్భంలో తమ ప్రభుత్వం మలేసియాలో పూర్తిగా సహకరిస్తుందన్నారు.

పరిషత్ అధ్యక్షపదవులకు 9-వ తేదీలోగ అభ్యర్థుల పేర్లుఖరారు

ముఖ్యమంత్రి ప్రకటన: నలుగురినీ సంప్రదించి నిర్ణయం చేస్తున్నట్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : రాష్ట్రంలోని 20 జిల్లా పరిషత్‌ల అధ్యక్షపదవికి అభ్యర్థుల ఎన్నిక పూర్తి అయిందనీ అయితే కొన్నింటి విషయంలో తమ నిర్ణయాలను ప్రకటించేముందు జిల్లాలోని మిత్రులతో చర్చించదలచినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు చెప్పారు.

చిత్తూరుజిల్లా పరిషత్ అధ్యక్షపదవికి శ్రీ జి. యన్. నాగిరెడ్డిని నిజామాబాద్‌కు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నిక చేసినట్లు ముఖ్యమంత్రి నేడు వెల్లడించారు. కృష్ణా, పశ్చిమగోదావరి, శ్రీకాకుళము, నల్గొండ మెదకు మొదలైన జిల్లాలకు సంబంధించి కాంగ్రెసునాయకులతో సంప్రదించినమీదట ప్రకటించ దలచినట్లు ఆయన చెప్పారు. సెప్టెంబరు 9 లోపల 20 జిల్లాపరిషత్‌ల అధ్యక్షపదవికి కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నిక పూర్తి అవుతుందన్నారు. జిల్లా పరిషత్‌లలోని కాంగ్రెసు సభ్యులు తమకు సంపూర్ణమైన అధికారము ఇచ్చినప్పటికీ ఎవరైనా తమ నిర్ణయాన్ని రుద్ద దలచలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. నెల్లాళ్లనుంచి జట్లు జట్లుగా జిల్లా నాయకులతో సంప్రదిస్తున్నట్లే, సమావేశాల అనంతరమే తన నిర్ణయాలను వెల్లడిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

కొంతమంది వ్యక్తులు తమకు వాస్తవముగాలేని బలము మద్దతు వున్నదని భావించడమువల్ల చిక్కుగావుందనీ అటువంటి వారికి నచ్చచెప్పటకు కొంత టైము తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17

ఆఫీసుకు తగిన భవనం కావలెను

డైరెక్టర్, దక్కన్ సర్కిల్ C/o సర్వేయర్ జనరల్ వారి కార్యాలయము, హోతిబర్‌కల, డెహ్రాడూన్ వారికి హైద్రాబాదు మరియు సికింద్రాబాదులో, ఒకటి లేక హెచ్చు ప్రదేశములలో సుమారు 40,000 చ. అ. ల ఆఫీసు అకామిడేషన్ కావలయును. కంట్రోలర్ ఆఫ్ అకామిడేషన్, హైదరాబాదు వారి నిర్ణయంప్రకారం నెలవారీగా అద్దె చెల్లింపబడును. ఆసక్తిగల వ్యక్తులు వెంటనే పూర్తి వివరాలతోను, ప్లానులతోను వ్రాయకోరుచున్నాము.

DA 25/(94)/64

చెవిటివారికి శుభవార్త

స్పెక్టకల్ హియరింగ్ కరెక్టర్ అండ్ సైంటిఫిక్ ఫిట్టింగ్స్

అధునాతనమైన స్పెక్టకల్ ఎయిడ్స్, బిహైండ్–ది ఇయర్ ఎయిడ్స్ మరియు ఇతర ట్రాన్సిస్టర్ రకములలో మీవినికిడి ఇబ్బందులు తొలగించుకోండి. మా హియరింగ్ ఎయిడ్ సలహాదారుడు క్రింద తెలిపిన తేదీలలో ఆయా స్థలములకు రాగలరు. మీ వినికిడి శక్తిని పరీక్షించుటకు అతను ఆడియో మీటరును కలిగివుండును. మీకు సరిపోవు హియరింగ్ ఎయిడ్‌ను ఎన్నుటలోను,సలహాలను ఇచ్చుటకు,వివిధ హియరింగ్ ఎయిడ్‌లనుగూర్చి వివరించుటకు వారు మీకు తోడ్పడుదురు. సలహాలు కోరువారు ముందుగా తెలుపుకొనవలయును.

సలహాను పొందుటకు కాలము: మొదటి రెండు రోజులు: ఉ॥ 8–30 నుండి మ॥ 12–30 వరకు మ॥ 2–30 నుండి సా॥ 6–30 వరకు. ఆఖరు రోజు :– ఉ॥ 8–30 నుండి మ॥ 12–30 వరకు

నెల్లూరు: శ్రీ రాఘవ టిహోల్, బోర్డింగ్ & లాడ్జింగ్, ట్రంకు రోడ్. 1964 సెప్టెంబరు 7, 8, 9 తేదీలు.

గుంటూరు: ఉడిపి కృష్ణ భవన్, కైలు రోడ్. 1964 సెప్టెంబరు 10, 11, 12 తేదీలు.

మోడరన్ రేడియో కంపెనీ, (హియరింగ్ ఎయిడ్ డివిజన్) మద్రాసు - 10.

బాలికల వారము

నేటినుండి 14–9–64 తేదీ వరకు

కాలేజి మరియు పాఠశాలల బాలికలకు ప్రత్యేక అమ్మకములు!

	రు. పై.		రు. పై.
1. సూరత్ టిస్యూ చీర 6 గజాలు	35–00	6. ప్రింటెడ్ చేనేత చీర	7–50
2. ప్రింటెడ్ నైలెక్స్ చీర 6 గజాలు	29–50	7. బనారస్ అసలు శిల్కు జరీ అంచు చోళీ గుడ్డ	15–00
3. మైసూరు శిల్కు 6" జరీ అంచు చీర 6 గజాలు	19–50	8. చేనేత చోళీ గుడ్డ	2–50
4. జోధ్‌పూర్ వ్రస్టయిల్ చిఫాన్ చీర 6 గజాలు	16–50	9. మైసూరు 6" జరీ అంచు పావడ	13–50
5. ప్రింటెడ్ వాయిల్ చీర	8–50	10. ప్లాస్టిక్ స్పాట్ వాయిల్ పంట	7–50

మొత్తముగా బనారస్, ఎంబ్రాయిడరీ చీరలు 33% తగ్గింపు ధరకు అమ్మబడును.

విచ్చేయండి: శారీ సెంటర్ ఫోన్: 85163

142, మౌంట్ రోడ్, తౌజండ్ లైట్స్, మద్రాస్–6.

షాపు ప్రతి ఆదివారము ఉ॥ 10 నుండి మ॥ 1 గంటవరకు తెరిచివుండును.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

దీపావళి కథల పోటీ

ముగింపు తేదీ 1-10-'64

- నవంబర్ నెలలో వెలువడే ఆంధ్ర సచిత్ర వారపత్రిక తొలి సంచిక దీపావళి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. ఈ సందర్భంలో ఎప్పటికిమల్లే యీ ఏడాదికూడా 'కథలపోటీ' నిర్వహిస్తున్నాము. మంచి కథలకు మరింత ప్రోత్సాహం యిచ్చే నిమిత్తం బహుమతులను పెంచడంకూడా చేస్తున్నాము.
- మొత్తం మూడు బహుమతులుంటాయి. బహుమతి పొందిన కథలకు చెందిన సర్వహక్కులు, ఆంధ్ర సచిత్ర వారపత్రికవై వుంటాయి.

మొదటి బహుమతి రు. 900 లు
రెండవ బహుమతి రు. 500 లు
మూడవ బహుమతి రు. 350 లు

- ఇతివృత్తం తెనుగు జీవితానికి సంబంధించినదై వుండాలి.
- కథ అరతావు సైజు కాగితాలపై ఒకవేపు సిరాతో రాసిపంపాలి. పన్నెండు పుటలకు మించరాదు.
- పోటీకి గడువు అక్టోబర్ ఒకటవ తేదీ. అంటే మా కార్యాలయానికి అటుపై చేరిన రచనలు ఎంతమాత్రమూ పోటీకి స్వీకరింపబడవు. తమ తమ రచనలు తిరస్కరింపబడినప్పుడు తిరిగి పొందాలని కోరేవారు తమ రచనలతోనే తగినన్ని తపాలాబిళ్ళలు జతపర్చిన చిరునామాగల కవరులను పంపడం తప్పనిసరిగా భావించాలి.
- పోటీ విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. అనువాదాలు, అనుకరణలు పనికిరావు. రచనలు సొంత రచనలైతీరాలి. సంపాదకుల నిర్ణయమే తుది నిర్ణయం.
- ప్రతి రచయిత తన రచనతోపాటు (1) కలం పేరుతో రాస్తే అసలు పేరు (2) కథ తన సొంతమేనని తెలిపే ఒక జాబూ, పూర్తి చిరునామా విధిగా పంపాలని గ్రహించగోరుతున్నాము. పోస్టేజీ లేని రచనలు ఎంతమాత్రము త్రిప్పి పంపబడవు.
- పోటీలో బహుమతులను పొందిన కథలు మూడూ; నవంబర్ 6 దీపావళి ప్రత్యేక సంచికలో వేస్తాము. పోటీలో బహుమతులను పొందని కొన్ని రచనలను కూడా సచిత్ర వారపత్రిక ఇతర సంచికలలో ప్రచురణార్థం స్వీకరించడం జరిగితే ఆయా రచనలను మామూలు రచనలుగానే స్వీకరించడం జరుగుతుంది. వాటికి యథోచిత పారితోషికం యివ్వడం జరుగుతుంది.
- కవరుపై 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. రచనలు "సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1" చిరునామాకే పంపాలి. వ్యక్తుల పేర్లతో పంపే రచనలు ఎంతమాత్రమూ ఆమోదింపబడవు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone:Madras:22244&21747; Hyderabad: 42703.